

# వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

వయోవృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వయస్సు పెరిగే కొద్దీ వచ్చే శారీరక మానసిక మార్పులను గమనించి వారికి తగిన వైద్యం అందించడంలో

2లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 01, మే 2026 | 16 పేజీలు







# చైతన్య దినోత్సవం మేడే

## 1886లో చికాగోలో కార్మికుల పోరాట ఫలితమే మేడే

ప్రభుత్వాల ఒత్తిడికి భయపడకుండా ఆందోళనలో పోలీసుల లాఠీలకు బెదరకుండా ఉద్యమాలే ఊపిరిగా భావించి నేటికీ సమస్యల సాధనకు పోరు సాగిస్తున్నారు కార్మికులు. కనీస వేతనాలు, పని గంటలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై ఆందోళనలు చేస్తూ పాలకులను మేలుకొలుపుతున్నారు. ఈ క్రమంలోనే కార్మికులు సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ సమస్యలను సాధించుకునేందుకు గాను, కార్మికుల ఐక్యతను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం మే ఒకటో తేదీన మేడే దినోత్సవాన్ని ఘనంగా కార్మికులు జరుపుకుంటారు.

ఎందరో కార్మికుల త్యాగ ఫలితమే కార్మిక దినోత్సవం

పని గంటలు, కార్మిక చట్టాల అమలుకు పోరు

ఇండియాలో 1923లో మొదటిసారిగా మేడే నిర్వహణ

నేడు మేడే

2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఐక్య ఉద్యమాలు చేపట్టారు. రాజీలేని పోరాటాలు సాగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళనల ద్వారా ఒత్తిడి తెచ్చారు. పలు సమస్యలను పరిష్కరించుకున్నారు. నేటికీ సమస్యల పరిష్కారానికి పోరు సాగిస్తున్నారు. రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యల సాధన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు. కార్మిక లోకం కదం తొక్కితే సాధించలేనిదంటూ లేదు.



2లో..

# ధాన్యం కొనుగోళ్ల ఆలస్యంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఆగ్రహం

**అధికారులకు అల్టిమేటం!**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనుమాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలు ఉధృతరూపం దాల్చగా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు దూకుడుగా స్పందించారు. గురువారం కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడి పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో భారీగా ధాన్యం కుప్పలు పేరుకుపోయినా కొనుగోళ్ల నత్తనడకన సాగుతుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజులుగా ధాన్యం రాశులుగా పోసి ఎదురు చూస్తున్నామని, కేవలం రెండు లారీలు మాత్రమే

నల్గొండ జిల్లా ఫోక్సో న్యాయస్థానం

# సంచలన తీర్పు

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష

నల్గొండ టౌన్ ఏప్రిల్ 30, ప్రభాతవార్త

గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన ఉప్పుతుల దుర్గాప్రసాద్ నాగార్జునసాగర్ కు చెందిన మహిళను వివాహం చేసుకోవడం

2లో..






## చైతన్య దినోత్సవం మేడే

### మొదటి పేజీ తరువాయి..

గ్రామాల్లో జండాలను ఆవిష్కరించి భారీ ర్యాలీలు చేపట్టి సభలు సమావేశాలు నిర్వహించి మేడే ప్రాధాన్యతను తెలియజేస్తారు. కార్మికులు సాధించిన విజయాలను వివరిస్తారు. సాధించాల్సిన సమస్యలపై ఎలా పోరు సాగించాలో మాట్లాడుతూ కార్మికులను చైతన్య పరుస్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నేడు మే డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు. నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత వారం రోజులుగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ మే డే ను విజయవంతం చేయాలని అన్ని రంగాల కార్మికులు వేడుకల్లో పాల్గొనాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. భవన నిర్మాణ సంఘం, పెయింటర్స్, లారీ అసోసియేషన్, ఆటో అసోసియేషన్, గ్రామీణ హమాలీల సంఘం, సిపిఎం, సిపిఐ, ఏఐటీయూసీ, సిఐటియు తదితర సంఘాలు మేడే వేడుకలు విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అధిక దేశాలలో ఈ వేడుకలు జరుపుకుంటారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం గా చెప్తుంటారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవం. చికాగోలో 1886 సంవత్సరంలో కార్మికులు నిర్వహించిన ప్రదర్శన మేడే పుట్టుకకు పునాదివేసింది. ఈ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో ఎంతోమంది కార్మికులు పోలీసులు జరిపిన కాల్పుల్లో మృతి చెందారు. కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగులను అందించారు. కార్మికుల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న నేపథ్యంలో తిరుగుబాటు చేశారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అంటూ కార్మిక లోకం కదం తొక్కుతూ పోరాటాలు సాగించారు. కార్మికులు కూడా మనుషులే అంటూ కార్మికులకు కూడా శక్తి పరిమితులు ఉంటాయని బండ చాకిరి తాము చేయలేమంటూ పనిముట్లు కింద పడవేసి ఎనిమిది గంటలకు పని దినాల కోసం కార్మికులు పోరాటాలు చేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించటం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని మరో ఎనిమిది గంటలు విశ్రాంతి, మరో ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పోరాటాల ద్వారా హక్కులను సాధించుకున్నారు. యాంత్రిక యుగం రాకముందు మనుషులు గంటలకు. బానిస బతుకుగా చెప్పుకునేవారు. మానవులు తమ విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నారు. భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణిత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్ లో 1862లో సమ్మె చేశారు. ఆ సమయంలో రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తే తాము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. మొదటగా కార్మికులు ఉద్యమాన్ని అమెరికాలోని ఫిలడెల్ఫియా లో పని గంటలు తగ్గింపు కోసం ప్రారంభించారు. కార్మికులు పరిశ్రమలు నడవకుండా స్తంభింపజేశారు. దీంతో 1837లో రోజుకు 10 గంటల పని దినాన్ని అమెరికా ప్రభుత్వం శాసనబద్ధం చేసింది. 1923లో మొదటిసారి భారతదేశంలో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో కార్మిక వర్గంలో చైతన్యం పెరిగింది. అప్పటి నుంచే మేడేను నిర్వహిస్తున్నారు. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, పరిణామాలతో అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోలేదు. ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికులు జరిపిన పోరాటాలు ఫలించాయి. ఇప్పటికి కూడా ఐటి పారిశ్రామిక రంగాలలో అధిక గంటలు పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. ఆయా రంగాల్లో కార్మిక చట్టాల అమలుకు పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. పాలకవర్గాలు బహుళ జాతి సంస్థలను దేశంలోకి ఆహ్వానిస్తూ పెట్టుబడులు పెట్టేలా చేస్తున్నాయి. దీంతో ఆయా సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు శ్రమదోపిడికి గురికాక తప్పడం లేదు. దీంతో పోరాటాల బాటపడుతున్నారు. నేడు సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రధాన పట్టణాలలో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో మే డే వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు కార్మిక లోకం సిద్ధమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గ కేంద్రాల్లో, 19 మున్సిపాలిటీల పరిధిలో, 73 మండల కేంద్రాల్లో మేడే వేడుకలు అంబరాన్ని అంటనున్నాయి. పారిశ్రామిక, వ్యవసాయ, ఐటీ, ఉత్పత్తి రంగాలలో కార్మికులు లేకపోతే పనులు ముందుకు సాగని పరిస్థితి. యంత్రాలను వినియోగిస్తున్నప్పటికీ కార్మికులు లేకపోతే యంత్రాలు సైతం ముందుకు వెళ్లలేవు. ఈ క్రమంలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమగ్ర చట్టాలను రూపొందించి అమలు చేయాలని వివిధ సంఘాల కార్మికులు పాలకులపై పోరాటాలు చేస్తున్నారు. నేడు నిర్వహించే మేడే వేడుకల్లో కార్మికులు కథం తొక్కనున్నారు.

## వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

### మొదటి పేజీ తరువాయి..

వైద్యులు నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండల కేంద్రంలోని డే కేర్ సెంటర్ ను గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ లో అందిస్తున్న సేవలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.డే కేర్ సెంటర్ లో ప్రస్తుతం ఎంతమంది వయోవృద్ధులు సేవలు పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు ఆహారం, వైద్య సేవలు సక్రమంగా అదుగుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. సెంటర్ ఎంతమంది పంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత, సౌకర్యాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలన్నారు.డే కేర్ సెంటర్ లో ఉన్న డాక్టర్, మెడికల్ సిబ్బందితో మాట్లాడి వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలు చికిత్స విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల ఆరోగ్యం ముఖ్యమని, వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు సమయానికి అందించాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కీసర (బొర్ర) లింగారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, డివిజన్ వైస్ చైర్మన్ బాలాజీ, డాక్టర్ సత్యనారాయణ, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎర్రం మనోహర్, తన్ని బోయిన ప్రసాద్, గోలనుకొండ ధర్మయ్య, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఒగ్గు శివయ్య, సోం నరసింహ్మ,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ఆలస్యంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఆగ్రహం

### మొదటి పేజీ తరువాయి..



వచ్చాయని రైతులు తెలిపారు. ఇంకా 80 నుంచి 100 కుప్పల వరకు ధాన్యం కొనుగోలుకు మిగిలి ఉందని వెల్లడించారు.రామచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కనీస మద్దతు ధరను ప్రకటించడమే కాకుండా గన్ని బ్యాగులు, తర్పాలిన్ వంటి వసతులను కూడా అందిస్తున్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో అమలు లోపించడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు.నల్లగొండ జిల్లా కనగల్ మండలంలో ధాన్యం కొనుగోలు ఆలస్యంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటనను ప్రస్తావిస్తూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తేమ శాతం పేరుతో కొనుగోళ్ల ఆలస్యం చేయడం, మిల్లర్లమధ్యవర్తులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేయడం తీవ్రంగా ఖండించారు. మక్కజొన్న కొనుగోళ్లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోందని అన్నారు.ఎండ, వానకు తడుస్తూ రైతులు ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి నెలకొనడం దారుణమని పేర్కొన్నారు. తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్తో మాట్లాడినట్లు, రెండు రోజుల్లో కొనుగోళ్ల వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. హామీలు అమలు కాకపోతే బీజేపీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ ఘటనతో జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవస్థపై తీవ్ర చర్చ మొదలైంది. రైతుల సమస్యలు వెంటనే పరిష్కారం కాకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తం అయ్యే అవకాశముందని స్పష్టమవుతోంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరిఅశోక్ గౌడ్, సీనియర్ నాయకులు పాశం భాస్కర్, జగన్మోహన్ రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లా ఫోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు

### మొదటి పేజీ తరువాయి..

జరిగింది. ఆ మహిళకు గతంలోనే వివాహం జరిగి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సదరు మహిళ భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోగా దుర్గాప్రసాద్ రెండవ వివాహం చేసుకున్నది. దుర్గా ప్రసాద్ అతని భార్య ఇద్దరు కూతుర్లను తీసుకొని బతుకుదెరువు కోసం కోళ్ల ఫారంలో పనిచేయడానికి నార్కట్ పల్లి మండలం కొండపాకోనిగూడెం వెళ్లడం జరిగింది.ఈ క్రమంలో ఏప్రిల్ 20, 2018 రోజున నిందితుడు దుర్గాప్రసాద్ రెండవ భార్య కూతురైన 14 ఏళ్ల మైనర్ బాలికను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని సాయంత్రం 7 గంటల 30 నిమిషాల సమయంలో కొండపాకోని గూడెం గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ సమీపంలో వాహనం ఆపి చెట్ల పొదల్లోకి లాక్కెళ్ళి అత్యాచారయత్నం చేయబోగా బాలిక గట్టిగా కేకలు వేసి పరిగెత్తుకుంటూ వచ్చి ఇంటికి చేరుకు న్నారు. అనంతరం జరిగిన విషయం విషయాన్ని తల్లికి చెప్పడంతో ఆమె తన రెండవ భర్త ఆయన దుర్గాప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని 21 ఏప్రిల్ 2018 రోజున నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు సమగ్రమైన దర్యాప్తు జరిపి అండర్ సెక్షన్ 504, 506, 9(1)(ఎం(ఎన్),10 ఫోక్సో యాక్ట్ 2012 కేసు నమోదు చేయడం జరిగింది. సుదీర్ఘ విచారణ అనంతరం గురువారం నల్గొండ జిల్లా ఫోక్సో న్యాయస్థానంలో 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 4 వేల రూపాయల జరిమానా విధించింది.

బాధిత మైనర్ బాలికకు 2 లక్ష రూపాయల పరిహారం ప్రకటించింది. ఇటీ కేసులో ప్రాసిక్యూషన్ తరపున సరైన సాక్షాలను ప్రవేశపెట్టి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ బలమైన వాదనలు వినిపించారు. సమగ్రమైన ఇన్వెస్టిగేషన్ చేయడంలో ఆనాటి నార్కట్ పల్లి ఎస్ హెచ్ ఓ గోవర్ధన్, ప్రస్తుత ఎస్ హెచ్ ఓ విష్ణు కీలకపాత్ర పోషించారు. సిడిఓలు నరసింహ, కిరణ్ మరియు భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన ఈ కేసు పురోగతి సాధించడానికి సహకరించారు.

## చెల్లింపుల జాప్యం వెనుక ఏముందో...?

**17 నెలల తర్వాత వచ్చిన నిధులు ఇంకా ఖాతాల్లోనే**

**డాటా ఎంట్రీ ఆపరేటర్లకు తప్పని తిప్పలు**

**ఖాతాల్లోనే మూలుగుతున్న 72.27 లక్షల నిధులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే పనులు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు చెల్లింపులు ఆలస్యమవుతున్న వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. దాదాపు 17 నెలల తర్వాత ప్రభుత్వం విడుదల చేసిన రూ.72,27,030 నిధులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, అసలు పనిని నిర్వహించిన ఆపరేటర్లకు ఇప్పటికీ చెల్లింపులు జరగకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.జిల్లా గణాంక విభాగం నుంచి ఈ నెల 8న నిధులు విడుదల చేసి మండలాల వారీగా కేటాయింపులు పూర్తి చేశారు. తుర్కపల్లి మండలానికి రూ.3,00,945, రాజపేటకు రూ.3,62,520, ఆలేరు మండలానికి రూ.2,58,660,



మోటకొండూరుకు రూ.2,14,050, యాదగిరిగుట్టకు రూ.3,05,670, భువనగిరికి రూ.4,45,695, బొమ్మల రామారానికి రూ.3,15,240, బీబీనగర్కు రూ.4,41,465, పోచంపల్లికి రూ.3,20,035, నారాయణపురానికి రూ.4,33,845, చౌటుప్పల్కు రూ.4,02,810, రామన్నపేటకు రూ.5,12,430, వలిగొండకు రూ.5,97,225, ఆత్మకూరుకు రూ.2,63,730, మోత్కూరుకు రూ.1,61,045, అడ్డగూడూరుకు రూ.2,97,720, గుండాలకు రూ.3,31,320 చొప్పున నిధులు కేటాయించారు. అదనంగా భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూరు, యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీలకు కూడా ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారు.అయితే, నిధులు విడుదలై 15 రోజులు గడిచినా, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్క రూపాయి కూడా అందకపోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మారుస్తోంది. మండల స్థాయిలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వంటి కారణాలు ఈ ఆలస్యానికి దారితీస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సర్వే సమయంలో రాత్రింబవళ్ళు కష్టపడి పని చేశాం. అప్పట్లో తాత్కాలికంగా ఖర్చులు భరించాం. ఇప్పుడు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసినా, మాకు ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది అంటూ పలువురు డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు తమ వ్యక్తిగత అప్పులు తీర్చుకోలేక ఆర్థికంగా కుదేలయ్యామని చెబుతున్నారు.ఇదిలా ఉండగా, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. విడుదలైన నిధులు ఎందుకు నిలిచిపోయాయి, ఎక్కడ జాప్యం జరుగుతోంది అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు. అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు.పారదర్శకత లోపిస్తే ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటుందని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. వెంటనే పెండింగ్ చెల్లింపులు విడుదల చేసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలుతీసుకోవాలని సూచిస్తున్నాయి. ప్రస్తుతం పరిస్థితి కొనసాగితే ఈ అంశం మరింత పెద్ద వివాదంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

## 1.5 కిలోల గంజాయి, మోటార్ సైకిల్ స్వాధీనం

**హుజూర్‌నగర్ క్రైమ్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణ శివారులో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి150 కిలోల నిషేధిత గంజాయి, మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చరమందరాజు తెలిపారు. గురువారం ఆయనస్తానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు , సమాచారం మేరకు ఎస్ఐ బండి మోహన్ బాబు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణ శివారులోని పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్ వెనుక ఉన్న ఖాళీ ప్లాట్ల వద్ద కొంతమంది గంజాయి తాగుతున్నారని సమాచారం రాగా అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, గంజాయి విక్రయానికి పాల్పడుతున్నట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్లు అరెస్టు అయిన వారిలో కోదాడకు చెందిన షేక్ సుభాని , హుజూర్ నగర్ కు చెందిన చౌడంయశ్వంత్, ములకలపల్లి నాగ మణికంఠ, చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన చెందిన షేక్.అబ్దుల్ లు ఉన్నారు. ప్రధాన నిందితుడైన షేక్ సుభాని ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన సాయి అనే వ్యక్తి నుంచి 8,000 రూపాయలకు గంజాయిని కొనుగోలు చేసి ఆ గంజాయిని హుజూర్‌నగర్‌లో అధిక ధరలకు



విక్రయించేందుకు తన స్నేహితుడైన యశ్వంత్ సాయంతో ఇక్కడికి తీసుకువచ్చినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టరీత్యా గంజాయి అమ్మిన వినియోగించిన నేరమని, గంజాయి వంటి అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ బండి మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి నరేష్, శంభయ్య సత్యనారాయణ నాగరాజు లు పాల్గొన్నారు.

# పట్టుబట్టి పదిలో మెరిశారు... విజయంతో మురిశారు

**పది ఫలితాల్లో మండలంలో 98శాతం ఉత్తీర్ణ.**
**గతేడాది కంటే స్వల్పంగా తగ్గిన ఫలితాలు.**
**ఉత్తీర్ణతలో ఏడాది బాలికలదే పైచేయి.**
**బాలికలు 99శాతం, బాలురు 98 శాతం ఉత్తీర్ణత సాధించారు**
**అక్షర్ 585 మార్కులతో మండలంలో టాప్.**
**మండలంలో 581 మార్కులతో సహస్ర ద్వితీయ,**
**577 మార్కులతో శ్రీవిద్య తృతీయ స్థానం**




**చిట్యాల రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో చిట్యాల మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఉపాధ్యాయుల సూచనలు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధించారు. కష్టేఫలి అన్నట్లుగా సంవత్సరం పాటు ఎంతో శ్రమించి నేడు అందరితో శెబాష్ అనిపించుకున్నారు. మండలంలో మొత్తం 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 11 ప్రభుత్వ, 6 ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియంలో మొత్తం 467 మంది ( బాలురు 263, బాలికలు 204) విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 462 మంది ఉత్తీర్ణులు కాగా, 5 మంది అణుత్తీర్ణులయ్యారని మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ తెలిపారు. బాలికలు 99 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 98 శాతం సాధించడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో 271 మందిలో 266 మంది ఉత్తీర్ణులై 98.08 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ప్రైవేట్ పాఠశాలల్లో 196 మంది విద్యార్థు లందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారని ఎంఈవో వివరించారు.

### శత శాతం ఫలితాలతో మెరిసిన పాఠశాలలు...

చిన్నకాపర్తి, ఏపూర్, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిట్యాల, వనిపాకల, ఎలికట్టె గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, చిట్యాల పట్టణంలోని లొయోల, గ్రీన్ గ్రోవ్, సేంట్ మేరీ, ఠాగూర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లు 100శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటాయి. గుండ్రాంపల్లి, నేరడ జడ్పీ హెచ్ఎస్ లు 97శాతం, వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్ 96 శాతం, ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్ 82 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### మండల టాపర్లు వీరే..

చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ హైస్కూల్‌కు చెందిన బాలగోని అక్షర్ 600 మార్కులకు గానూ 585 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. అదే పాఠశాలకు చెందిన పందిరి సహస్ర 581 మార్కులతో ద్వితీయ స్థానం, చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన హెచ్చు శ్రీవిద్య 577 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

### పాఠశాలల వారీగా టాపర్లు వీరే...

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన కె. దీక్షిత 574, ఏపూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన తర్ర అఖిల్ 573, లొయోల హైస్కూల్‌కు చెందిన కోమల రెడ్డి 569, గ్రీన్ గ్రోవ్ హైస్కూల్‌కు చెందిన డి. కౌశిక్ రెడ్డి 568, వెలిమినేడు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కె. దీక్షిత 567, నేరడ జడ్పీహెచ్ఎస్, చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎడ్ల శ్రీజ 565, చిట్యాలలోని ఠాగూర్ హైస్కూల్‌కు చెందిన ఎం. సంయుక్త, ఏ. తేజశ్రీ 563, పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బత్తుల శశాంక్ 561, చిన్నకాపర్తి జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన మెట్టు వైష్ణవి 559, చిట్యాలలోని న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన జె. నందిత 557, చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కొండ ఆలేఖ్య 554, ఏపూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి. లక్ష్మిప్రసన్న 551, చిట్యాల జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన జి. కీర్తన 548, చిట్యాలలోని సెయింట్ మేరీ హైస్కూల్‌కు చెందిన అబ్దుల్ 546, పెద్దకాపర్తి జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన జెల్ల సంతోషి 545, ఏపూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన తర్ర శివమణి 544, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి. రిత్విక్ 541, ఎ. అక్షితకు 537, ఎలికట్టె జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన కె. అక్షిత 536, చిట్యాల, గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎండీ సాహిన్, జి. లహరి 531, వనిపాకల జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన ఎం. మణికంఠ 530, ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆర్. నవదీప్ 524, వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన వి. ప్రణతి, ఎస్. అక్షిత 503 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభి నందించారు. మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ విద్యారు ్థలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.

## నేరాలు-దారుణాలు

# వ్యవసాయ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

**మద్యానికి బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా**
**గుడిపల్లి పోలీసులను అభినందించిన డి.ఎస్.పి, శ్రీనివాసరావు**

**పెద్ద అడిశర్లపల్లి,29 ఏప్రిల్ ప్రభాతవార్త:** ఉమ్మడి పీఏ పల్లి, గుడిపల్లి మండలంలోని ఎమ్మార్పీ కాలువల వద్ద ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లను దొంగిలించిన దొంగల ముఠాను గుడిపల్లి పోలీసులు చాక చక్యంగా అరెస్టు చేశారు, బుధవారం నాడు గుడిపల్లి పోలీస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలిపిన వివరాలు ...ఈ నెల 25 తేదీన గణపురం గ్రామానికి చెందినటువంటి రైతు ఎర్రబోతుల అనంతరెడ్డి తన మోటార్ ను వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారని గుడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు,గుడిపల్లి ఎస్ ఐ డి. నరసింహులు వెంటనే స్పందించి విచారణ చేపట్టగా కోనమేకల వారి గూడెం దగ్గర ముగ్గురు నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామ పంచాయతీ అంజనపురం గ్రామానికి చెందిన ముగ్గురు పేర్లు చంద్రవంక చంద్రయ్య, సూరబోయిన గిరి, భైరవని కొండలు అదుపులోకి తీసుకొని విచారించారు,ఈ ముగ్గురు వ్యక్తులు మద్యానికి బానిసై గత కొన్ని రోజులుగా పీఏ పల్లి గుడిపల్లి మండలాల్లో ఎస్ఎల్బీసీ కాలువలో మోటార్లను దొంగిలించుకుని అమ్ముకున్నట్టు వారు ఒప్పుకున్నారు, వీరిని విచారించగా 14 మోటార్లను రికవరీ చేసినట్లు వారు తెలిపారు, నిందితులను జ్యుడీషియల్ రిమాండ్కు తరలించునున్నట్లు దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి సిఐ నవీన్, గుడిపల్లి ఎస్సై నరసింహులు తెలిపారు, ఆయన వెంట సిబ్బంది కర్ణాకర్, ఏడుకొండలు శేఖరు లును దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ రావు అభినందించారు

# మైనర్‌పై అత్యాచారయత్నం కేసులో 7 ఏళ్ల జైలు శిక్ష

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**



నల్లగొండ జిల్లాలో కలకలం రేపిన మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడు ఉప్పుతల దుర్గా ప్రసాద్‌కు పోక్సో న్యాయస్థానం గట్టి శిక్ష విధించింది. ఈ దారుణ ఘటన 2018 ఏప్రిల్ 20న నార్కట్పల్లి మండలం కొండపాకొని గూడెంలో చోటు చేసుకుంది. సవతి తండ్రిగా ఉన్న నిందితుడు బాలికను మోసం చేసి తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు. అయితే బాలిక ధైర్యంగా ప్రతిఘటించి కేకలు వేయడంతో అతని చెర నుంచి తప్పించుకుని ఇంటికి చేరింది.తరువాతి రోజు అనగా ఏప్రిల్ 21న నార్కట్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సుదీర్ఘ విచారణ అనంతరం గురువారం కోర్టు తుదితీర్పు ఇచ్చింది.కోర్టు కోర్టు తల తీర్పులు నిందితునికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. అదేవిధంగా బాధిత 14 ఏళ్ల బాలికకు రూ.2 లక్షల పరిహారం అందించాలని ఆదేశించింది.ఈ కేసును పటిష్టంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్, అప్పటి ఎస్ హెచ్ ఓ కే. గోవర్ధన్, ప్రస్తుత ఎస్ హెచ్ ఓ విష్ణు, సిడిఓ లు నరసింహ, కిరణ్, భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన కీలక పాత్ర పోషించారు.ఈ తీర్పుతో బాలలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని న్యాయవ్యవస్థ మరోసారి స్పష్టం చేసింది.

# జాతీయ రహదారిపై బొలేరో బోల్తా

## ట్రాఫిక్‌కు అంతరాయం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నల్గొండ నుంచి హైదరాబాద్ వైపు ప్లాస్టిక్ బస్తాల లోడుతో వెళ్తున్న బొలేరో వాహనం అకస్మాత్తుగా టైరు పేలడంతో అదుపు తప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంతో వాహనంలోని ప్లాస్టిక్ బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడి దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. సమా చారం అందుకున్న ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బస్తాలను, వాహనాన్ని రహదారి పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను సక్రమంగా నియంత్రించారు.



## వైభవంగా కొనసాగుతున్న ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో దాతలు యాద సుమిత వెంకన్న కుటుంబ సభ్యుల సహకారంతో నూతన



ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 29 నుంచి మే 1, 2026 వరకు మూడు రోజుల పాటు జరుగుతుంది. నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా నేడు రెండవ రోజు యాద సునీత దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వేద స్వస్తి మండప పూజలు, జలాధివాస దేవతా ఉద్వాసన,మూలమంత్ర అనుష్టానాలు,గణపతి రుద్ర సహిత ప్రధాన దేవత హోమములు, ధాన్యాధివాసం, పుష్పాదివాసం, ప్రధాన దేవత హోమం, మండప పూజలు, మంత్రపుష్పం, ఆశీర్వచనం, ధార్మిక కార్యక్రమాలు ఆలయ అర్చకులు గుండెపుడి జానకిరామ శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహింపబడినవి. నేటితో ముగియనున్న ఉత్సవాలు. నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలను ముఖ్యమైన ఘట్టం ధ్వజస్తంభ ప్రతిష్టాపన నేడు ధ్వజస్తంభ ప్రతిష్టాత్మ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మాజీ శాసనసభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు దాతలు కోరారు

## నకిరేకల్ మండల టాపర్ గా శ్రీ చైతన్య విద్యార్థిని శ్రీ మాన్వి



**నకిరేకల్. ప్రభాతవార్త .ఏప్రిల్ 30**

నకిరేకల్‌లోని శ్రీ చైతన్య పాఠశాల బుధవారం 10వ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేసింది, దీంతో ఆ పాఠశాలకు ఫలితాల సునామీ వచ్చింది. జి. శ్రీ మాన్వి 600కి 591 మార్కులతో అత్యధిక స్కోరు సాధించగా, ఆమెతో పాటు మరో 585, 580 మార్కులు సాధించారు. మొత్తం 54 మంది విద్యార్థులలో, 13 మంది 550కి పైగా మార్కులు, 34 మంది 500కి పైగా మార్కులు సాధించారు. మొత్తం సగటు మార్కులు 513గా ఉన్నాయి. యాజమాన్యం తరఫున, ఏజీఎం సుజిత, హైస్కూల్ కోఆర్డినేటర్ ఎంఎన్ఆర్, ప్రిన్సిపాల్ కాటంరాజు, డీన్ సుష్మ, టెన్త్ ఇన్‌చార్జ్ వీరయ్య, ఉపాధ్యాయ బృందం ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడంలో సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను అభినందించారు. ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడంలో నాయకత్వం వహించిన చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీవిద్య వారిని అభినందించారు. శ్రీ చైతన్య పాఠశాల టాప్ టెన్ ఫలితాలలో విజయం సాధించడం గర్వకారణమని శ్రీధర్ మరియు శ్రీవిద్య అన్నారు, భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## అమీర్ అలీ ఫౌండేషన్ ద్వారా ప్రతిభగల విద్యార్థులకు సన్మానం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:**



హాలియా మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అమీర్ అలీ ఫౌండేషన్ తరఫున పెయింటర్ అమీర్ అలీ మెమొంటోలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పేద విద్యార్థులను గుర్తించి వాళ్ళ ప్రతిభకు ప్రోత్సాహకరంగా సన్మానించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, చెన్ను వెంకట్ రెడ్డి, అక్కయ్య బాబు, షర్ఫుద్దీన్, జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**గుండాల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం గుండాల మండలం అనంతారం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం కుప్పలను పరిశీలించిన కలెక్టర్, రైతులకు అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టార్పాలిన్లు, గన్ని సంచులు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిపడా ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు.ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్రాల్లో లారీల కొరత ఉంటే వెంటనే అదనపు వాహనాలను ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## పదిలో ఫలితాలలో నియోజక వర్గంలోనే టాపర్ గా నిలిచిన అలేఖ్య

**మాడుగులపల్లి, ఏప్రిల్ 30ప్రభాత వార్త**



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నాడు వెలువడిన పదోతరగతిఫలితాలలో, మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన, పల్లె అలేఖ్య 600 మార్కులకు, 573 మార్కులతో, మిర్యాలగూడ నియోజకవర్గం లోనే టాపర్ గా నిలిచి అందరి ప్రశంషలు పొందిందని, అలేఖ్య ను మండల విద్యాధికారిని సీఎచ్ వెంకటమ్మ,పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు రాలు అరుణ కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినదించారు. పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన పేద విద్యార్థిని, కుటుంబ పరిస్థితులు బాగా లేక పోయినా, ఉపాధ్యాయుల సలహాలు, సూచనల మేరకు పట్టుదలతో చదివి చక్కటి మార్కులు సాధించిందని, విద్యార్థిని చిన్న తనం లోనే తండ్రి మరణించగా,తల్లి మానసిక పరిస్థితి బాగాలేకపోయిన, పెద్దమ్మ కళమ్మ సంరక్షణలో, ఉపాధ్యాయుల సూచనల, సలహాల మేరకు పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని ని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

## ఎదిగే పిల్లలు పోషకహారం తీసుకోవాలి



**మాడుగులపల్లి, ఏప్రిల్ 30ప్రభాత వార్త**

ఐసీడిఏస్, సెర్ప్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన కిషోర భలికలు,తీసుకోవా ల్సి న, పోషకహారం,వ్యక్తి గత పరిశుభ్రత పై, భాలికలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, వేసవిని దృష్టిలో పెట్టుకొని, విద్యార్థులు, బాలికలు, స్మార్ట్ ఫోన్ ధ్యాసలో పడి, చెడు వ్యసనాల భారిన పడకుండా,ఉండేలా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వేసవిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక శిక్షణ తరగతులను వినియిగించుకోవాలని తెలిపిన ఆగమోత్కూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ నాగమని. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు, ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చింత కాయల సతీష్ యాదవ్, అంగన్వాడీ టీచర్ కల్పన, గ్రామస్థులు, మహిళలు తదితరులున్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలు



**పెద్దవూర ఏప్రిల్ 30**

మండల పరిధిలోని సంగారం గ్రామంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్షీ ౖనరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 29, 30 తేదీలలో ఘనంగా నిర్వహిచారు..ఈ సందర్భంగా గ్రామ భక్తులందరు 30న ఉదయం విశేష పూజలు, మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు . భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు నిమ్మల సాయిరెడ్డి, , అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి, , వల్లెం వెంకటనారాయణ రెడ్డి, , అవుదొడ్డి నాగరాజు, వజ్జ వెంకటరెడ్డి, చిట్టీమల్ల లక్ష ్మణ్, కంచర్ల బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూనూతల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా లింగంపల్లి వెంకటయ్య

**గుర్రంపోడు,ఏప్రిల్ 30, ప్రభాత వార్త :**



గుర్రంపోడు మండలం జూనూతల గ్రామపంచాయతీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా గ్రామ మాజీ సర్పంచ్ లింగంపల్లి వెంకటయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్ రజిత లింగంపల్లి వెంకటయ్య ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యక్షులుగా వాకిటి చక్రవర్తి, కార్యదర్శిగా గుర్రం వెంకటయ్య, మరియు ఆరుగురు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. జూనూతుల గ్రామపంచాయతీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమస్యలను పరిష్కరించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.తన ఎన్నికలకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యతోనే సమాజం ఎదుగుతుంది

## విద్యార్థుల భవిష్యత్ బలపడే దిశగా

## ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.

## ...మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**కొండమల్లేపల్లి.ఏప్రిల్30,ప్రభాతవార్త:** కొండల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక వద్ద 20 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్‌అండ్‌బి,సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్‌లతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లా డుతూ ప్రభుత్వం విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం అన్న నమ్మకంతో, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోందన్నారు.ఈ స్కూల్ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా,ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో,అత్యాధునిక సౌకర్యాలతో ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేసుకుందాం అని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రీడా కార్యక్రమాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తు, దేశంలో ఎక్కడాలేని ఈ సమగ్ర ఇంటిగ్రేటెడ్ స్కూల్ మోడల్ తెలంగాణ ప్రభుత్వదూరదృష్టికి నిదర్శనమని తెలిపారు.పనులు వేగంగా సాగేందుకు ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే డైట్ చార్జీలను 40,కాస్మెటిక్ చార్జీలను 200పెంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు..గ్రామీణ రహదారి సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, అలాగే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఇది ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు,స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 80.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమంలో నల్గొండ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి రామ్మోహన్,మన్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు నాయిని జమున మాధవరెడ్డి,దొంతం అలివేలు సంజీవరెడ్డి,ఆర్డీవో రమణా రెడ్డి,కోల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ సరస్వతి రవినాయక్,కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మెగా,ఇంజనీరింగ్ సంస్థ లక్ష్మారెడ్డి,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మండల పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని మడమ తిప్పని నైజం కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి



**మునుగోడు,ఏప్రిల్30,ప్రభాతవార్త:**

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి పేద విద్యార్థుల విద్యకు చేయూతనిస్తూ ఇంటర్‌లో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాదించిన విద్యార్థిని విద్యార్థులకు 151 మందికి 2 450000 రూపాయల నగదు ప్రోత్సాహక బహు మతులను అందించారు ఎమ్మెప్య కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.దేవరకొండ నియోజక వర్గం గుడిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన దోటి శివాని మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ కస్తూరిబా కళాశాలలో ఇంటర్ చదువు తూ ద్వితీయ స్థానం సాదించిన సందర్బంగా బహుమతిని అందుకుంటూ,తన తమ్ముడు దోటి శివ క్యాన్సర్‌తో చావుబ్రతుకుల మద్య కొట్టుమిట్టాడుతున్నాడని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతుల దృష్టికి తీసుకొచ్చింది.విద్యార్థిని శివాని తన తమ్ముడు కోసం పడుతున్న ఆవేధన రాజగోపాల్‌రెడ్డి దంపతులతో పాటు అక్కడున్న వారినందరిని కంటతడి పెట్టించింది.అదే వేదికపైన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ ృ రాజ్ గోపాల్‌రెడ్డి స్పందించి ఆదు కుంటామని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలను తక్షణ ఆర్థిక సహాయం అందించి., 2.5 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. అదేవిదంగా మును గోడు పట్టణానికి చెందిన రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి రెండు 2,50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు రాజగోపాల్ రెడ్డి. మునుగోడు పట్టణానికి చెందిన రాచమళ్ల సత్యనారాయణ కుమారుడు రాచమళ్ల మోక్షి త్ (5 సం.) అవయవ వ్యవస్థ సరిగా పనిచేయక (మల్టీ ఆర్గాన్ డిసీస్ తో) ఇబ్బందిపడుతూ ఎల్‌బీ నగర్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని సత్యనారాయణ దంపతులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెయిన్ బో ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.వెంటనే 250000 తక్షణ ఆర్థిక సహాయం అందించి భరోసా

# ఘనంగా పదవీ విరమణ వేడుకలు

**చింతపల్లి,ఏప్రిల్30,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న నిర్మల పదవీ విరమణ వేడుకలను గురువారం ఆసుపత్రి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శ్రీదేవి, డా.ఎగ్బాల్‌లు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ నిర్మల సమయపాలన పాటిస్తూ, విధులకు హాజరై,అందరి మన్ననలు పొందారని అన్నారు.ఆమె సొంత గ్రామం మల్లెపురాజుపల్లికి చెందిన పలువురు గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు నిర్మల సుధాకర్‌రెడ్డి దంపతులను పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి నిర్మల దంపతుల కూతురు ప్రజ్ఞ,అల్లుడు మంజునాథ్ రెడ్డి, బంధువులు మన్మథ రెడ్డి,మంజుల దంపతులు,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్దే మన లక్ష్యం..

**నాంపల్లి ఏప్రిల్30,ప్రభాతవార్త:** మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో పంచాయతీ ఆవరణలో సాధారణ గ్రామసభ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించి గ్రామంలోని బెల్టు షాపులు,నాటుసారాయి దుకాణాలు నిర్మూలన చేయాలనీ అందరి సమక్షంలో తీర్మానించారు..ఈ సందర్బంగా సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిసలవుతున్నట్లు తెలిపారు. పలువురు రోగాలు,ప్రమాదాల భారిన పడుతున్నట్లు వెల్లడించారు. నాటుసారా, మద్యం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడు తున్నాయని మండి పడ్డారు.తీర్మానానికి విరుద్ధంగా ఎవరైనా మద్యం, నాటుసారాయి అమ్మితే 25 వేల రూపాయలు జరిమానా, చట టభద్ధంగా చర్యలు ఉంటాయని తెలిపారు.అదేవిదంగా మద్యం అమ్ము తున్నారనే విషయం తెలిపి పట్టిస్తే,వారికి 5వేల రూపాయలు బహుమతిని ప్రకటించారు. సోమవారం నుండి గ్రామంలో పూర్తిగా బెల్టు షాపులు, నాటు సారాయి నిర్మూలన చేసి గ్రామ అభివృద్ధికి సహ కరించగలరని కోరారు కార్య క్రమంలో గ్రామ పజలు, మహిళలు, యువకులు, బెల్టు షాపుల నిర్వహకులు స్వచ్చందంగా ముందుకువచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరిరెడ్డి, వార్డు మెంబెర్స్ గొడ్డటి ఈదమ్మ, గొడ్డటి ముత్యాలి,చెన్నోజు గోవిందమ్మ,కనకటి శేఖర్, పల్లెటి వినోద్, సెక్రటరీ శంకర్ గ్రామ సంబంధిత అధికారులు,గ్రామ సిబ్బంది, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రింట్ మీడియా అధ్యక్షునిగా గంట శ్రీనివాస్

**చండూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త:**





చండూరు మండలం ప్రింట్‌మీడియా అధ్యక్షునిగా గంట శ్రీనివాస్(వార్త ),ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల సురేష్( నమస్తే తెలంగాణ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షుడుగా వంగూరి నగేష్, ఉపాధ్యక్షులుగా సంగెపు మల్లికార్జున్, కోశాధికారిగా నాగిళ్ల శంకర్,కమిటీ సభ్యులుగా ప్రింట్ మీడియా జర్నలిస్టులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఉత్తమ మార్కులు సాధించిన వారికి బహుమతులు

**మర్రిగూడ,ఏప్రిల్30,ప్రభాతవార్త :**



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ,ద్వితీయ,తృతీయ శ్రేణి విద్యార్థులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదర్శంతో బహు మతులను గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్యగౌడ్ గురువారం అందజేశారు. గొట్టిముక్కుల ప్రసన్నకు మొదటి బహుమతి 8116 రూపాయలు, బొంగు మనీకి రెండవ బహుమతి 5116 రూపాయలు, అయితేగోని శ్రీచందనకు 3116 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేతరి శంకర్,వార్డు సభ్యులు కలిమర కల్పన,గుండెపురి శ్రీను, అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పోరెడ్డికి ఎర్రజెండా నివాళులు

**మర్రిగూడ/గట్టుప్పల్,ఏప్రిల్30,ప్రభాతవార్త :**




గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పోరెడ్డి సత్తిరెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం టౌన్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ పోరెడ్డి సత్తిరెడ్డి చిన్నతనం నుండే భూమి కోసం,భుక్తి కోసం తెలంగాణ రైతాంగ పోరాట నాయకత్వం వహించిన నాయకులతో సంబంధాలు ఏర్పరచుకొని ఎర్రజెండా పక్షాన పేదలకు న్యాయం జరగాలని అనేక ప్రజా పోరాటాలు పాల్గొన్నారని,రజాకార్‌లు పార్టీ రహస్యం చెప్పమని సత్తిరెడ్డిని చిత్రహింసలు పెట్టినా,పార్టీ రహస్యాన్ని,పార్టీ నాయకులను కాపాడిన గొప్ప ధైర్యశాలి కామ్రేడ్ సత్తిరెడ్డిఅని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్,పెద్దగాని నరసింహ, కర్నాటి వెంకటేశం,నాయకులు ఖమ్మం రాములు,ముసుకు బుచ్చిరెడ్డి, గుమ్మికొండ యాదిరెడ్డి,ముసుకు బుచ్చిరెడ్డి,నల్లవెల్లి భిక్షం, పసుపుల చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య,దుబ్బాక శంకరయ్య,కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

**: కౌన్సిలర్ దేశపాక లత రాజేష్**



**చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** మున్సిపాలిటీ లో 7 వ వార్డు కి చెందిన విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ దేశపాక లత రాజేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా విద్యార్థుల పై చదువుల కొరకు సహాయం చేయటానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అవురెడి సుందర్, ఎర్రుల నరేష్, కుక్కల వీరేష్, చిత్రగంటి నవీన్, పాల అభిషేక్, అఖిల్, ఓంకార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని ఒకటో వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వలన శివనేని గూడెం గ్రామంలోని ప్రజలు ఆరోగ్య ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా మున్సిపల్ ఎలక్షన్ల తర్వాత శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారని పార్టీ హామీని నెరవేర్చాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ కోరారు. ఎండాకాలం లో ఎండ తీవ్రత మరోవైపు డంపింగ్ యార్డ్ కాల్చడంతో వచ్చిన దుర్వాసనతో కూడిన పొగ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : దైద రవీందర్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తెలిపారు. గురువారం నార్కెట్ పల్లి మండలం అమ్మనబోల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కట్టగూరి కాటమయ్య గౌడ్ ఇటీవల మృతిచెందిన సందర్భంగా, దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాటమయ్య గౌడ్ దశదిన కర్మల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైళ్ళ మధుసూదన్ రెడ్డి, అమ్మనబోల్ గ్రామ సర్పంచ్ కొంపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కావటి పరశురాములు యాదవ్, ఉప సర్పంచ్ చిలుకూరి మల్లేష్, వార్డు సభ్యులు సురుగు కుమార్, గొంగడి లవకుమార్, సీనియర్ నాయకులు రాపోలు వెంకన్న, ఎల్లారెడ్డి, కన్నెబోయిన సతీష్, శివ, దినేష్, మునిఫ్ స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు నివాళులు అర్పించిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**



నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సీనియర్ కారోబార్ గోసుల వెంకన్న అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామం లో శోకసంద్రం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్, పాలకవర్గ సభ్యులు, కార్యనిర్వహణ అధికారి సిహెచ్. రవి కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు వెంకన్న భౌతిక కాయానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకన్న సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మహిళా-శిశు భద్రతపై అవగాహన కార్యక్రమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా మరియు శిశు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో జరుగుతుంది. ఈ సందర్భంగా యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు హాజరై మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించనున్నారు. కావున గ్రామంలోని మహిళలు, యువత, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ పెల్లెందులో లింగస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కూతురు పుట్టినరోజున అన్నదానం

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 30**



నార్కెట్ పల్లి మండలం మాధ ఏడవెల్లి గ్రామ వాస్తవ్యులు పైళ్ల శ్రీనివాస్ సుజాతల కూతురు పైళ్ల చైతన్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 100 మందికి నిరుపేదలకు, నిస్సహాయులకు,బాటసారులకు, మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 550 రోజున సంస్థలో 4వ సారి అన్నదానం చేశారు. మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అన్నదానం చేయడం చాలా సంతోషం గా ఉంది అని పైళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో ముఖ్యమైన రోజులని గుడిలోనే కాకుండా నిరుపేదలు ఉండే స్థలంలో దానం చేయడం సృష్టిని కాపాడినట్లు అవుతుంది, మనం చేసే ప్రతి దానం గుడిలో చేస్తేనే దేవుడు చూస్తాడు, వేరే స్థలంలో చేస్తే చూడడు అనే అపోహ విడాలి అని కోరారు.రోడ్డు మీద నిస్సహాయులు చాలామంది ఉన్నారు వారికి మనమే చేయూత ను ఇవ్వాలి అన్నారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా వైభవంగా ఉత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**

మండలంలోని ప్రసిద్ధ హరి హర క్షేత్రం గోపలాయపల్లి గ్రామంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన పరిధిలో ఉన్న కొండపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఏకాదశ కలశ స్నపన ఉత్సవం, ప్రత్యేక అలంకరణ, ఆరాధన, తీర్థ గోష్ఠి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ కనిపించగా, ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పరవశాన్ని కలిగించాయి.




## పదవ తరగతి ఫలితాల్లో న్యూ విజన్ స్కూల్ ప్రభంజనం

**నకిరేకల్, ప్రభాతవార్త. ఏప్రిల్ 30,**



ఏ. కృత్వీక 584 మార్కులు



ఎన్. హర్షశ్రీ. 582 మార్కులు

నకిరేకల్ పట్టణానికి చెందిన న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఎ. కృత్వీక 584 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, ఎన్. హర్షశ్రీ 582 మార్కులతో రెండో స్థానం దక్కించుకున్నారు. మొత్తం 53 మంది విద్యార్థుల్లో 41 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. అశోక్ కుమార్, యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ఉన్నత విద్యలోనూ, ప్రవేశ పరీక్షల్లోనూ రాణించి తమ తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నకిరేకల్ మండల టాపర్‌గా శ్రీ చైతన్య విద్యార్థిని శ్రీ మాన్వి

**నకిరేకల్. ప్రభాతవార్త .ఏప్రిల్ 30**



నకిరేకల్‌లోని శ్రీ చైతన్య పాఠశాల బుధవారం 10వ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేసింది, దీంతో ఆ పాఠశాలకు ఫలితాల సునామీ వచ్చింది. జి. శ్రీ మాన్వి 600కి 591 మార్కులతో అత్యధిక స్కోరు సాధించగా, ఆమెతో పాటు మరో 585, 580 మార్కులు సాధించారు. మొత్తం 54 మంది విద్యార్థులలో, 13 మంది 550కి పైగా మార్కులు, 34 మంది 500కి పైగా మార్కులు సాధించారు. మొత్తం సగటు మార్కులు 513గా ఉన్నాయి. యాజమాన్యం తరఫున, ఏజీఎం సుజిత, హైస్కూల్ కోఆర్డినేటర్ ఎంఎస్ఆర్, ప్రిన్సిపాల్ కాటంరాజు, డీన్ సుష్మ, టెన్త్ ఇన్‌చార్జ్ వీరయ్య, ఉపాధ్యాయ బృందం ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడంలో సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను అభినందించారు. ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడంలో నాయకత్వం వహించిన ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీవిద్య వారిని అభినందించారు. శ్రీ చైతన్య పాఠశాల టాప్ టెన్ ఫలితాలలో విజయం సాధించడం గర్వకారణమని శ్రీధర్ మరియు శ్రీవిద్య అన్నారు, భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**: జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్లగొండ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు రెమిడియల్ (ప్రత్యేక) తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణకు తెలియజేసారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా విద్య, ఇంటర్ విద్యా శాఖ అధికారులతో ఇంటర్, పదవతరగతి ఫలితాలు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు,రెమిడియల్ తరగతులను జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరిస్తు నల్గొండ జిల్లాలో 15 ఇంటర్ కళాశాలలు ఉన్నాయని, మొదటి, రెండవ సంవత్సరాల పరీక్షలు రాసిన విద్యార్థులలో 1982 మంది ఫెయిల్ అయ్యారని, వారికి ఏప్రిల్ 18 నుండే హాఫ్ లైన్ లో రేమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సప్లమెంటరీ పరీక్షల్లో వారు ఉత్తీర్ణులయ్యేలా



కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ప్రిన్సిపాల్ సెక్రటరీ పాఠశాల టాయిలెట్లు,ఇతర చిన్న చిన్న మరమ్మతులు,అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఈ డబ్ల్యు ఐడిసి ఎస్ ఈ బలప్రసాద్,డి ఈ ఓ భిక్షపతి,తదితరులు హాజరయ్యారు.

# నల్లగొండ వార్త

## మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ పదవి విరమణ.

ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ, ఏప్రిల్ 30,ప్రభాత వార్త :** గత 31 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో అంకితభావంతో పని చేసిన ఎందరో మన్నలు పొంది స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా నేడు దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో పదవీ విరమణ పొందుతున్న యం.పూర్ణ చందర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని, పూర్ణ చందర్ దంపతులకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసి,శేషజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దేవేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి,మైనార్టీ నాయకులు నజీర్, కౌన్సిలర్లు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాల్లో పదవ తరగతి ఫలితాల ప్రభంజనం

**ఉమ్మడి నల్గొండ జిల్లా సగటు 99.60**



**నల్గొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు అద్భుతమైన ప్రతిభను కనబరిచాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో అసాధారణ ఫలితాలు నమోదయ్యాయి. ఈ ఫలితాలపై ఉమ్మడి జిల్లా రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ గంధ్ర హర్షం వ్యక్తం చేశారు.

నల్గొండ జిల్లా 100 ఉత్తీర్ణతతో రికార్డు సృష్టించింది.

యాదాద్రి భువనగిరి: 99.20 ఉత్తీర్ణత సాధించారు.

సూర్యాపేట జిల్లాలో 99.20 ఉత్తీర్ణత సాధించారు.

ఉమ్మడి జిల్లా సగటు 99.60 ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు: వ్యక్తిగత మార్కుల పరంగా మైనారిటీ గురుకుల విద్యార్థినులు అత్యుత్తమ స్కోర్లతో సత్తా చాటారు: కోదాడ గర్ల్స్ విద్యార్థిని పఠాన్ రెహానా 585/600 సుధా సార్థిక 578/600 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. హుజూర్ నగర్ గర్ల్స్ విద్యార్థిని యం.సహరిక 575/600 , యం.డి అంజుమ్ 573/600 మార్కులతో మెరిసారు. మిర్యాలగూడ పాఠశాలకు చెందిన హాఫీజా 572/600 మార్కులు సాధించారు. ఈ అద్భుత విజయానికి కారకులైన విద్యార్థులకు, నిరంతరం శ్రమించిన ప్రిన్సిపాళ్లకు, ఉపాధ్యాయులకు మరియు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ ఫలితాలు మాపై నమ్మకాన్ని పెంచడమే కాకుండా, విద్యా ప్రమాణాల విషయంలో మా బాధ్యతను మరింత పెంచాయన్నారు. మాకు అన్ని విధాలా సహకరిస్తున్న ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫలితాలు మైనారిటీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని మరోసారి నిరూపించాయని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఎన్.జి కళాశాల రికార్డ్ అసిస్టెంట్ పిచ్చమ్మ పదవీ విరమణ

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 30, ప్రభాత వార్త:**



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో సుదీర్ఘకాలం సేవలందించిన రికార్డ్ అసిస్టెంట్ శ్రీమతి పగిడిమర్రి పిచ్చమ్మ గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. పిచ్చమ్మ గడచిన 25 ఏళ్లుగా కళాశాలలో స్వీపర్‌గా తన విధులను అత్యంత క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహించారని అన్నారు. ఆమె పనితీరును గుర్తించిన ప్రభుత్వం ఇటీవల ఆమెకు రికార్డ్ అసిస్టెంట్‌గాపదోన్నతి కల్పించిందని తెలిపారు. ఒక సాధారణ ఉద్యోగిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ రికార్డ్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేయడం పట్ల కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో జరిగిన వీడ్కోలు సభలో వైస్ ప్రిన్సిపాల్స్ డా. పరంగి రవికుమార్ మరియు డా. అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ పిచ్చమ్మ సేవలు కళాశాల అభివృద్ధిలో మరువలేనివని, ఆమె నిరాడంబరత అందరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డా. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు,తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు డా. జ్యోత్స్న, డా. జి. భాగ్యలక్ష్మి, సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి సుధాకర్, కార్యాలయ సిబ్బంది, పిచ్చమ్మ కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొని ఆమెకు శేష జీవితం ఆరోగ్యంగా,ప్రశాంతంగాగడవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన వార్డు సభ్యులు

సొంత ఖర్చులతో 15 కెవి సింగిల్ ఫేజ్ బుడ్డి ఏర్పాటు



**నల్గొండ రూరల్ ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీలోని 5వ వార్డు ఎస్సీ కాలనీలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని స్థానిక గ్రామపంచాయతీ 5వ వార్డ్ పాలకమండలి సభ్యురాలు సుంకరి పావని మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన పాలకమండలి సభ్యురాలు తన సొంత డబ్బులతో నూతన 15 కెవి సింగిల్ ఫేస్ విద్యుత్ బుడ్డిని అసిస్టెంట్ లైన్మెన్ శంకర్ తోడ్పాటుతో కాలనీలో లో ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. కాలనీలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడంతో పలువురు అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. తమ వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామపంచాయతీ సహకారంతో సమస్యను వీలైనంతవరకు వరకు పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సల్వాది సైదులు, ఉప సర్పంచ్ సుంకరి సుమలత మోహన్ రావు, గ్రామస్తులు కస్పరాజు శ్రీనివాస్, షేక్ అస్గర్, పేరపాక జగపతి, కందుల గణేష్ గ్రామ హెల్పర్ షేక్ లతీఫ్, మేడబోయిన లింగస్వామి, సుంకరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహా రెడ్డి లకు సన్మానం

**ఆలేరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి, ఐఎఎస్ హోదా పొందిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి లకు యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆలేరు వి.ఆర్. జూనియర్ కళాశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం అనుబంధ సాహిత్య సంస్థల ప్రతినిధులు సిధారెడ్డి, నరసింహా రెడ్డి లను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ, ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా కవి తన లక్ష్యం వైపు నిరంతరం ప్రయాణం సాగించినప్పుడు ఇలాంటి పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. సమాజంపై కవికి ఉన్న బాధ్యత గొప్పదని, లోకాన్ని పరిశీలిస్తూ తన అభిప్రాయాలను కవిత్వంగా వ్యక్తపరచాలని సూచించారు. డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ, తాను ఇష్టపడి అభ్యసించిన విద్యే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని చెప్పారు. తెలుగు భాషా సాహిత్యం తనను కవిగా, అధికారిగా తీర్చిదిద్దిందని, జీవితాంతం కవిగానే కొనసాగాలని తన అభిలాషగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు హరగోపాల్, అమ్మాయాది సత్యనారాయణ, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, బండిరాజుల శంకర్,నాలం అయ్యప్ప, బందారు జయశ్రీ, ఎస్.ఎన్. చారి, అభినయ శ్రీనివాస్, దేవినేని అరవిందరాయుడు, తొర్ర ఉప్పలయ్య, పోరెడ్డి రాజేశ్వరి, గుమిడెల్లి వెంకన్న, బయ్యని రాజు, మర్రి జయశ్రీ, రామ్ ప్రసాద్, మొత్కూరు సుజాత, భైరపాక స్వామి,కమలాకర్, బాలరాజు, శ్రీరామకృష్ణ విద్యాలయం ఆచార్య బృందం, జనగాం సాహితీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**ఆలేరు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభకు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు హాజరై పౌర హక్కులు, ప్రభుత్వ పథకాలు, సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మిని, సర్పంచ్ గ్యార కవిత, గిర్దావర్ పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి, జీపీఏ గ్రామ పాలనాధికారి, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారం

**చలో కలెక్టరేట్ పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,**

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 30 ప్రభాతవార్త,**

కల కల కోసం కాదు కల ప్రజల కోసం అని పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. శనివారం రోజు ఆత్మకూర్ యం మండలంలో పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని చెప్పి ఇంతవరకు హామీలు ఇవ్వకపోవడం ఎద్దేవా చేశారు. కళాకారులకు నెలకు 5000 పింఛన్లు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పిన హామీలు తుంగల తొక్కాడని ఆయన విమర్శించారు. సమస్యలను పరిష్కరించకపోతే జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారు లైన అటువంటి చందు యక్ష గానం, కోలాటం, భాగవతం, భజన కళాకారులకు ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాలు గజ్జగట్టి చేత



డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటలకు ద్వారా కళాకారుల సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఒంటిపంటి గోపాల్ రెడ్డి ,వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు నాయిని రామ్ రెడ్డి ,నాయని యాదిరెడ్డి ,గుణబోయిన స్వామి, గొర్ల కాపరుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొమ్ము ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం నూతన ప్రజా నాట్యమండలి ఆత్మకూరు ఎం మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంఘపాక స్వామి, ఎల్లంకి స్వామి, సహాయ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కూరెల్ల నాగయ్య కమిటీ సభ్య లుగా బొల్లెపల్లి నవీను ,సంఘపాక అనిల్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని బలోపేతం చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 17 వరకు నిర్వహించనున్న విద్యా వారంను జిల్లాలో విస్తృతంగా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కార్యాచరణపై సమగ్ర చర్చ జరిగింది. విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని బలోపేతం చేయడం లక్ష ్యంగా ఈ వారాన్ని ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యా వారంలో మొదటి రోజు వేసవి శిక్షణ శిబిరాల ప్రారంభంతో పాటు పాఠశాలల్లో సివిల్ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రెండవ రోజు పదో తరగతిలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించనున్నారు. మూడవ రోజు సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లతో జిల్లా స్థాయి అవగాహన కార్యశాల నిర్వహించనున్నారు.



నాలుగవ రోజు బడిబాట కార్యక్రమంతో పాటు పేరెంట్‌టీచర్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఐదవ రోజు గ్రంథాలయ దినోత్సవంగా పుస్తక పఠనాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడతారు. ఆరవ రోజు కళలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నారు. ఏడవ రోజు జవహర్ బాల భవన్ దినోత్సవంగా జరుపుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయనున్నారు. సమగ్ర శిక్షా పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి పాఠశాలలో అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్‌లు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు. విద్యా వారాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా నిర్వహించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లోడింగ్ లో అంతులేని జాప్యం

**విసిగి వేసారి ధాన్యాన్ని ప్రైవేటుకు తరలిస్తున్న రైతులు**

**అన్నదాతలకు అండగా రోడ్డెక్కిన విపక్షాలు**

**పాత పద్ధతుల్లోనే ధాన్యం కొనుగోలు**

**ఆన్ లైన్ ట్రక్ షీట్ల విధానానికి స్వస్తి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాత వార్త:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తీవ్ర సంక్షోభంలోకి జారుకుంది. ఆన్‌లైన్ లోడింగ్ విధానంలో తలెత్తిన సాంకేతిక సమస్యలు, ట్రక్ షీట్ల జారీ లో జాప్యాలు కొనుగోళ్లను స్తంభింపజేస్తుండగా, కేంద్రాల వద్ద వడ్లు పేరుకుపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజులు గడిచినా లోడింగ్ జరగకపోవడంతో అన్నదాతలు తీవ్ర నిరాశలోకి వెళ్లి, చివరకు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలోని పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో నత్తనడకన కొనుగోళ్లు సాగుతున్నాయి. ప్రతి రోజు కొనుగోలు కావాల్సిన పరిమాణంతో పోలిస్తే చాలా తక్కువగా వడ్లు తీసుకుంటుండటంతో ట్రాక్టర్లు, లారీలు కేంద్రాల వద్ద కిలోమీటర్ల మేర క్యూల్లో నిలిచిపోతున్నాయి. తూకం యంత్రాల కొరత, కార్మికుల లేమి, నిల్వ సదుపాయాల లేకపోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయి. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం రైతులకు పెద్ద తలనొప్పిగా మారింది. సర్వర్ సమస్యలు, నెట్‌వర్క్ లోపాల కారణంగా ట్రక్ షీట్లు సమయానికి జనరేట్ కాకపోవడం వల్ల లోడింగ్ ప్రక్రియ పూర్తిగా





ఆలస్యమవుతోంది. కోత పూర్తయిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే రోజులు గడపడంతో, అకాల వర్షాల వల్ల తడిసిపోవడం, నాణ్యత తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు రంగంలోకి దిగుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను ఆకర్షిస్తున్నారు. తక్షణ నగదు అవసరం, కొనుగోలు కేంద్రాల్లో జాప్యాలు కారణంగా రైతులు కూడా నిర్బంధంగా ప్రైవేటుకు అమ్మకానికి మొగ్గ చూపుతున్నారు. దీంతో అన్నదాతలకు ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. రైతుల సమస్యలపై విపక్ష పార్టీలు రోడ్డెక్కాయి. పలు మండలాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానానికి తాత్కాలికంగా స్వస్తి పలికి, మాన్యువల్ పద్ధతిలోనే మిల్లు ట్యాగింగ్‌లు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో లోడింగ్ ప్రక్రియలో కొంత వేగం వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. జిల్లా యంత్రాంగం కూడా పరిస్థితిని సమీక్షి స్తూ కొనుగోళ్ల వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది. అదనపు సిబ్బంది, తూకం యంత్రాలు ఏర్పాటు, పని వేళల పెంపు వంటి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. అయినప్పటికీ నేలమట్టం స్థాయిలో సమస్యలు కొనసాగుతుండటంతో రైతుల్లో అసంతృప్తి పెరుగుతోంది. అకాల వర్షాల ముప్పు దృష్ట్యా త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయకపోతే భారీ నష్టం తప్పదని రైతులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవస్థలో నెలకొన్న లోపాలు అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా, తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు




## గుండాల ఎస్ఐ గా శోభన్ బాబు బాధ్యతలు స్వీకరణ

**గుండాల ,ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



:మండలంలో పోలీసు శాఖలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న తేజం రెడ్డి బదిలీపై వెళ్లడంతో, గుండాల పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్‌హెచ్‌వోగా ఎం. శోభన్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఏ సమస్య, ఫిర్యాదు అయినా ప్రజలు నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. పోలీస్ శాఖ నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే, ప్రజలు పోలీసులపై నమ్మకం ఉంచి, చట్టపరమైన సహకారం అందిస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. గుండాల మండలంలో శాంతి భద్రతలు కాపాడటం తన ప్రాధాన్యంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సీఎస్ఆర్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన వనరులను విస్తృతంగా వినియోగించుకునే దిశగా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలతో పాటు సీఎస్ఆర్ నిధులను అనుసంధానం చేస్తే మరింత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ అవసరాలను స్పష్టంగా గుర్తించి అమలు చేయగల ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులు వంటి కీలక రంగాల్లో సీఎస్ఆర్ నిధుల వినియోగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందించారు. స్థానిక పరిశ్రమలు, సంస్థలతో సమన్వయం చేసుకుని నిధులను సమీకరించి ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు కట్టుబడి పనిచేసి నిధుల సమర్థ వినియోగం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి సేవలు అభినందనీయం

పర్సన్ ఇన్చార్జి రామచంద్రయ్య.

మిర్యాలగూడ, ఏప్రిల్ 30. ప్రభాతవార్త:.



సహకార శాఖలో చిరుద్యోగి గా తమ ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి మూడున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో రైతులకు సేవలు అందించిన తాళ్ల వెంకటరెడ్డి సేవలు అభినందనీయమని సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్, పాక్స్ పర్సన్ ఇంచార్జ్ ఎస్.రామచంద్రయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు పాక్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేసి గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు సహకార శాఖ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి మెరుగైన సేవలందించిన ఆయన సేవా



నిరతిని కొనియాడారు. క్రమశిక్షణ కలిగి సేవా దృక్పదం తో సంఘ పటిష్టతకు కృషి చేస్తూ రైతులకు సహకార సంఘం ద్వారా అందిస్తున్న పలు సేవలను విస్తరింపజేసి సంఘాన్ని లాభాల బాటలో నడిపించి పలువురి రైతుల, అధికారుల మన్ననలు పొందారన్నారు. రైతులకు వడ్డీ రాయితీ, రుణమాఫీ, ఎరువుల, విత్తనాల విక్రయాలు, ధాన్యం కొనుగోలు తదితర సేవలను నిబద్ధతతో అందిస్తూ అంతర్జాల సేవలు వినియోగంలోకి తీసుకొచ్చి పాలదర్శక సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగి కి ఉద్యోగ విరమణ తప్పదని, అనంతరం తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడుపుతూ సమాజ సేవలో పాల్గొనాలన్నారు. అనంతరం ఆయనను పలువురు అధికారులు, సిబ్బంది రైతులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, సీసీ బ్యాంకు మేనేజర్లు కందుకూరి అలివేలు, సంధ్యారాణి, స్వేచ్ఛ భారతి, ఏపీఎం సూర్య నాయక్, లావూరి హరియా నాయక్, సూపర్వైజర్లు సిబ్బంది తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఫెయిల్

ఎమ్మెల్సీ ఎం సీ కోటి రెడ్డి



మాడుగులపల్లి, ఏప్రిల్ 30ప్రభాత వార్త

ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఫెయిల్ అయ్యిందని ఎమ్మెల్సీ ఎం సీ కోటి రెడ్డి అన్నారు.బుధవారం గారకుంట పాలెం, ధర్మపురం గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ఐ కే పి కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ హయంలో, రైతులకు గిట్టుబాటు ధర ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం లోని పెద్దలే, మిల్లర్లతో కుమ్మక్కై, ఉన్న మద్దతు ధరను కూడా లేకుండా చేశారాని అన్నారు. వారి వెంట గారకుంట పాలెం సర్పంచ్ పెద్ది కృపాకర్,కేశవా పురం సర్పంచ్ బూర సరిత రమేష్, సాగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగిళ్ల సైదులు, కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు,మాజీ సర్పంచ్ యాదగిరి తదితరులున్నారు

# ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి కార్యక్రమాలలో యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విధిగా హాజరుకావాలనినల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జి కొర్ర రామ్ సింగ్ నాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ అసెంబ్లీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు తప్పకుండావిత్ ఐ.వై.సి. యాప్ లో వారు పాల్గొన్న కార్యక్రమాలకు హాజరు వేసుకోవాలన్నారు. త్వరగా మిర్యాలగూడ అసెంబ్లీ,మండల,పట్టణ అసంపూర్తిగా ఉన్న కమిటీలు నియమించాలన్నారు. ఎల్లవేళలా నేను మీకు అందుబాటులో ఉంటా అని ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు న్యాయం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు,మండల అధ్యక్షులు, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ నాయకులు,పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో మెరిసిన ప్రణవి

మాడుగులపల్లి, ఏప్రిల్ 30ప్రభాతవార్త



మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లెంల ప్రణవి, బుధవారం వెలువడిన పదోతరగతి ఫలితాలలో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, నకిరేకల్ గురుకులంలో చదివి,600 మా ర్కులకు గాను 566 మార్కులు సాధించిన, విద్యార్థినికి , పాఠశాల ప్రిన్సిపాల్ శోభరాణి, ఉపాధ్యాయినిలు,తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ,కార్పొరేట్ కు దీటుగా మార్కులు సాధించి నందుకు సంతోషంగా ఉందని తెలిపారు

# తుంగపాడు హైస్కూల్లో నూరుశాతం ఉత్తీర్ణత



మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపాడు జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. వరుసగా మూడో సంవత్సరం పాఠశాల పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సర్పంచ్ బెడుదూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి శాలువలతో ఘనంగా సన్మానించారు తెలిపారు. ఉన్నత స్థాయి బోధనలు సాగిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు ఆదరించి తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగళ, ఉప సర్పంచ్ నర్సింహా, నాయకులు కంచు గట్ల లింగయ్య యాదవ్, బలరాం నాయక్, కరుణాకర్ రెడ్డి, మచ్చ వెంకన్న, శేఖర్ రెడ్డి, మచ్చ గాంధీ, పిడి షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# మంగ్త నాయక్ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం



మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

నందిపాడ్ బై పాస్ వద్ద నార్కెట్పల్లిఅద్దంకి రహదారి పై కారు ఢీ కొని మంగ్త నాయక్ మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండ గ్రామపంచాయతీ మైసమ్మ కుంట తండా కి వెళ్లిన ఎమ్మెల్యే మంగ్త నాయక్ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిందా, నాయకులు భాస్కర్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# డీ ఎస్పీ రాజశేఖర్ రాజును అభినందించిన రైస్ మిల్లర్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



చైన్ స్నాచింగ్ కి పాల్పడిన దొంగను 24 గంటల్లో పట్టుకొని బంగారు నగలు రికవరీ చేసినందుకు ప్రోత్సాహకంగా గురువారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజును సన్మానించారు. అదేవిధంగా నిందితుణ్ణి గుర్తించడంలో చాక చక్యంగా వ్యవహరించిన వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు, ఎస్ఐ సైది రెడ్డి లకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, పారిశ్రామిక వేత్త రంగా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో సత్తా చాటిన బీసీ గురుకుల విద్యార్థులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



తెలంగాణా ఎస్ ఎస్ సి బోర్డు వెల్లడించిన ఫలితాల్లో అవంతిపురం మహాత్మా జ్యోతి బా పూలె గురుకులం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ తెలిపారు. 68 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 45 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. కుమార్ అనే విద్యార్థి అత్యధికంగా 571 మార్కులతో ప్రథమ స్థాయిలో నిలవగా ఉత్తీరులైన విద్యార్థులకి ఏటీపీ నాగేంద్రమ్మ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా వైభవంగా ఉత్సవాలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30

మండలంలోని ప్రసిద్ధ హరి హర క్షేత్రం గోపలాయపల్లి గ్రామంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన పరిధిలో ఉన్న కొండపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఏకాదశ కలశ స్నపన ఉత్సవం, ప్రత్యేక అలంకరణ, ఆరాధన, తీర్థ గోష్టి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ కనిపించగా, ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పరవశాన్ని కలిగించాయి.

# ఘనంగా లక్ష మల్లికా పుష్ప పూజ

స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి.

గురువారం సాయంత్రానికి మట్టపల్లికి పెద్ద సంఖ్యలో భక్తులు.





**మఠంపల్లి. ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా రెండవ రోజైన గురువారం బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవా చార్యులు ఆచార్యత్వమున దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు తూ మాటి శ్రీనివాసా చార్యులు బ్రహ్మాచార్యులు రామాచార్యులు పద్మనాభచార్యులు లక్ష్మీ నరసింహామూర్తి బద్రి నారాయణ చార్యులు పనిభూషణ మంగాచార్యులు అర్చక పండితులచే శాస్త్రోక్తంగా స్వామివారికి లక్ష మల్లికా పుష్ప పూజ, శ్రీ స్వామి వార్ల, లక్ష్మీ అమ్మవారి సంవాదం (మధుపర్క) పూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు ఉదయం ఆలయంలో ప్రాతఃకాల అర్చనలు శ్రీ ధ్రువ స్వామికి పంచామృత అభిషేకములు ద్రవిడ ప్రబంధన సేవా కాలము ధ్రువ స్వామికి మల్లికా పుష్ప సహస్రనామార్చన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు గురువారం రాత్రి 12 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఎదుర్కోళ్ల మహోత్సవం వేద మంత్రములతో సమస్త మంగళ వాయిద్యములతో కళ్యాణ మండపం వరకు ఊరేగింపు కార్యక్రమం అనంతరం శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరగనున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కళ్యాణాన్ని తిలకించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పాలకవర్గం వారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కళ్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు మఠంపల్లి ఎస్సై పి బాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




# ప్రతి కుటుంబం స్వీయ గణన చేసుకోవాలి

**నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



జనగణన 2027 లో భాగంగా ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు, ఆయన గురువారం స్వీయ గణనప్రక్రియను స్వయంగా పూర్తి చేసిన సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు కూడా స్వీయ గణన చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొనాలని, సరైన, పూర్తి వివరాలు నమోదు చేయాలని అధికారిక వెబ్సైట్ ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు , మే 10వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియను చేసుకోవచ్చని పేర్కొన్నారు

# హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్




**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :** పౌరులందరూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల తో పాటు బాధ్యతలను గుర్తించి అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంత అవుతుందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని 8,9 వార్డుల పరిధిలో గల గోవిందపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం నిర్వ హించిన పౌర హక్కుల దినో త్సవం అవగాహన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడు తూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు, మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగం కల్పించి న హక్కులను సద్వినియోగం చేసు కొని అభివృద్ధిలో ముందుకు సాగా లన్నారు. ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ కోల ఉదయ భాను మాట్లాడుతూ చట్టాలను గౌరవిస్తూ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరా టం చేయాలని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ జల్లే పల్లి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కు మార్,ఏ ఈ రాజశేఖర్, రంగారావు, మాజీ కౌన్సిలర్ పాలడుగు సౌజ న్య, చిలక బత్తిని శాంతమ్మ, కోటమ్మ, జ్ఞానయ్య, గొట్టేముక్కల రాములు, రాము, కోటయ్య, పాలడుగు రాజు, శ్రీదేవి, దాసరి పున్నయ్య, శాంతా రాజ్యం, పార్థు, అబ్రహం, గోబ్బి రాము, ఆశోదు శ్రీనివాస్,స్థానిక గోవిందపురం వాసులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు టెంట్లు త్రాగునీరు ఏర్పాటు

**నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పుల్లంబండ తండ గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ బానోతు మంగమ్మ టెంట్లు, కూల్ వాటర్ క్యాన్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కల్పిస్తున్న పనులను సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు, ఎండ తీవ్రతను గమనించి ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకొని పనులు చేపట్టాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నాగరాజు, ఏపీవో శేఖర్ పంచాయతీ కార్యదర్శి అరుణ శ్రీ పాల్గొన్నారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వినియోగించాలి

## వ్యవసాయ శాస్త్రవేత్తలు సుకుమార్, శ్రీనివాస్ రెడ్డి



**నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త** భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులుఎరువులనువినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సుకుమార్ శ్రీనివాస్ రెడ్డిలు సూచించారు,రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వ హించిన అవగాహన సదస్సులో రైతులకు పలు సూచనలు ఇచ్చారు, మితిమీరిన ఎరువుల వాడకం వల్ల నేల సారం తగ్గిపోతుందని, దీని వల్ల కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన మందుల పిచికారీలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పై శిక్షణ ఇచ్చారు. వరి పైరుని ఆశించే చీడలు తెగుళ్ల గురించి రైతులకు క్లుప్తంగా నివారణకు పాటించాల్సి న చర్యలను వివరించారు యూరియా ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని గునీయంగా తగ్గించాలని, మార్కెట్లో ఆధిక రేటు దిగుబడిని ఇచ్చే వ్యవసాయ విశ్వ విద్యాలయము నుంచి వచ్చిన సన్న వరి రకం వంగాధాలు బిపిటి5204, తెలంగాణ సోనా, కెఫిన్ ఎం- 1638 వంటి రకాలు సాగు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్, దిర్శించర్ల గ్రామ సర్పంచి బుర్రి శ్రీనివాస్ క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు ఏప్రియల్30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాలీబాల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాత వా ర్త**

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణములో గురువారం వేసవి సెలవుల సంధర్భముగా వాలీబాల్ శిక్షణ కార్యక్రమాలను పిన్ని మధు ప్రారంభించారు. ఉదయం 6 నుంది 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు గ్రామములోని యువకులంతా పాల్గొనాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహానాబేగం. నాగేశ్వరరావు, భాస్కర్ రావు. బాలాజీ, మదన్మోహన్ గుప్తా, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# వైభవంగా లక్ష్మీనరసింహ్మస్వామి జయంతి ఉత్సవం

**మేళ్ళచెరువు ఏప్రియల్30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదాభూనీళాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో గురువారం శ్రీలక్ష్మీనరసింహాస్వామి జయంతి ఉత్సవ కార్య క్రమాలు వైభవంగా జరిగాయి. పాలాభిషేకం, అష్టోత్తర శతనామార్చనలు, సహస్రనామ కుంకుమార్చనలు, మంగళహారతులు, గుడిసేవలు, విశేష పూజలు, దైవనామస్మరణ భజనాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి జయంతి కార్య క్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నరసింహా చార్యులు, రంగభట్టరాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సహస్ర కలశాభిషేకంతో ముగిసిన స్వామి వారి జయంతి ఉత్సవాలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 30 (ప్రభాత వార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం జరిగిన సహస్ర కలశాబిషేకంతో దేవస్థానం లో గత 5 రోజులుగా జరుగు తున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్బంగా గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు ఉదయం నుండి ఘటాబిషేకం కోసం ప్రత్యేక ఏర్పాట్లను ప్రారంభించారు. ఆలయ ఆవరణలో 1,108 వెండి కలశాలను పంచారాత్ర ఆగమా శాస్ర ప్రకారం ఏర్పాటు చేసి వాటిలో ప్రత్యేకమైన ఒషధులను, ఔషధాలను, మనమూలిక లను,సుగంధ ద్రవ్యాలను, పండ్ల రసాలను, గంగజాలాన్ని వేసి వాటికి ప్రత్యేక ఆవాహన పూజలను చేశారు. వాటిపైన తెల్లని వస్త్రాన్ని పరిచి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు కలిసి పంచ సూక్తాలను పంచ ఉపనిషత్తులను దశశాంతులను పఠనం చేస్తూ స్వామి అమ్మవార్లకు సుమారు మూడు గంటల పాటు అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర కలశాభి భిషేకం కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన 1,108 కల శాలకు ఎదురుగా ప్రధాన కలశాన్ని ఏర్పాటు చేసి ఆ కలశాన్ని ఆలయ ప్రధాన అర్చకుల తలపై ఉంచుకొని ఆలయం చుట్టూ మూడు మార్లు ప్రదక్షిణం గావించారు. అనంతరం ఆ తీర్థంతో స్వామి అమ్మవార్లకు అభిషేకం పూర్తి చేశారు.



అలాగే యాగశాలలో గత 5 రోజులుగా జరుగు తున్న మూల మంత్ర హవనంలో భాగం గా చివర రోజు అంగరంగ వైభవంగా పూర్ణహుతిని చేశారు. పూర్ణాహుతి సామాగ్రి కీ దేవస్థానం చైర్మన్ నరసింహ మూర్తి, ఈ ఓ భవాని శంకర్లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాగశాలలో పూర్ణాహుతిని ఆలయ అర్చకులు, వేద పండితులుచదివే వేద మంత్రాలతో హోవనం నిర్వహించరు. అనంతరం స్వామి అమ్మవార్లకు వివిధ రకాల పట్టు వస్త్రాలను అనేక రకాల పుష్ప మాలికలతో శోభాయ మానంగా అలం కారం చేసి సాయం కాలం వేళ ప్రత్యేక సేవలో అధిష్టింపజేసి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఆలయం చుట్టూ ఊరేగింపు తీశారు.ఈ ఊరేగింపులో భక్తులు జయనారసింహ జయ జయ నారసింహ అంటూ పెద్దయత్తున నినాదాలు చేస్తూ స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ డిఇఓ నవీన్ కుమార్, ఏఈఓ శంకర్ నాయక్, ఆలయ సూపరిండెం ట్ సురేందర్ రెడ్డి,







చంద్రమోళి, సీతారామాచార్యులు ఆలయ అర్చకులు కాండూరి వెంకటా చార్యులు,సురేంద్ర చార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనొకర్పస్ పర్యావరణానికి ముప్పు..

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..



**ఆలేరు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌హెచ్-163 జాతీయ రహదారిపై ప్రధాన రహదారి వెంట కొనొకర్పస్ చెట్లు సుమారు 100 మీటర్ల మేర దట్టంగా పెరిగి వాహనదారులు, స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. మొదట్లో ఎండ నుంచి ఉపశమనం, చల్లని వాతావరణం కలిగిస్తున్నాయని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ చెట్లు భయాందోళనలకు కారణమవుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన ఈ చెట్లు దృశ్యమానతను తగ్గించి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో మరింత ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని వారు పేర్కొంటున్నారు. ఇక ఆరోగ్య పరంగా కూడా కొనొకర్పస్ చెట్లు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ చెట్ల నుంచి వెలువడే పరాగ కణాలు గాలిలో వ్యాపించి అలర్జీలు, తుమ్ములు, కళ్లకు ఇరిటేషన్ వంటి సమస్యలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా బాధితులు శ్వాస సంబంధిత ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నారని సమాచారం. పర్యావరణ పరంగా కూడా ఈ విదేశీ జాతి చెట్లు భూగర్భ జలాలను అధికంగా పీల్చుకోవడం, స్థానిక మొక్కల పెరుగుదలను అడ్డుకోవడం వంటి సమస్యలకు కారణమవుతున్నాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఇంతటి సమస్యలు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ చెట్లను తొలగించి స్థానిక జాతి చెట్లను నాటాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్డు పాలు చేస్తోంది

**తుర్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**
రైతును రాజు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను రోడ్డుపాలు చేస్తోందని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తలుగుతుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులతో కలిసి రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా వంచిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పది రోజులుగా రైతులు పడి గాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు .కనీసం ఐకెపి కేంద్రాల్లో నేటికి గన్ని బ్యాగులు, కాంటాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్థకు నిదర్శనం అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపామని రేపటిలోగా కొనుగోలు ప్రారంభించక పోతే వేలాదిమంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. రైతు



సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్, సర్పంచులు మోతీరాం నాయక్, సీతరాజు, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప శ్రీశైలం నాయకులు, భూక్య రవీందర్ నాయక్, రాజేష్ నాయక్, మేకల బాలకృష్ణ, సదుల్లా, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యాదాద్రి దేవస్థానానికి 6 బంగారు పుష్పాలు అందజేత

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 30 (ప్రభాత వార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసిం హ స్వామి దేవస్థానం కు కమల్ వాచ్ అధినేత చంద్మల్ తొట్ల,నిరాజ్ తొట్ల కుటుంబ సభ్యులు కలిసి స్వామి అమ్మవార్ల కు 54 గ్రాములతో తయారు చేయించిన 6 బంగారు పుష్పాలను దేవస్థానం డిఈఓ నవీన్ కుమార్ కు అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు, అధికారులు కలిసి స్వామి అమ్మవార్ల దర్శనాన్ని చేయించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొ న్నారు.




# స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 30 (ప్రభాత వార్త):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆమె ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం ఆమెకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద పండితులు ఆలయ అర్చకులు కలిసి ఘనంగా ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్,ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు, శ్రీధరాచార్యులు, వజ్జల లక్ష్మణా చార్యులు,ఆలయ అధికారులు ఏఈఓ శంకర్ నాయక్ సూపర్డెంట్ సురేందర్ రెడ్డి సీతారామాచార్యులు, అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 30 ప్రభాతవా ర్త**



తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాలు రెండవ రోజు గురువారము వైభవంగా కొనసాగాయి.ఈ సందర్భంగా దిగువ సన్నిధిలో గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, నారసింహ హోమం, ధన్వంతరి సహిత మహా సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి వంటి పుణ్యకార్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ముఖ్యంగా సుదర్శన హోమంలో ఎంపీడీవో లెక్కల గీతారెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ మాధవి కరుణాకర్ గౌడ్, ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మట్టిలో మాణిక్యం రాజేశ్వరి



**రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త):** రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చింతగారి రాజేశ్వరి అత్యుత్తమ మార్కులు సంపాదించి అందరి మన్ననలు పొందారు. దళిత కుటుంబంలో అతి పేద నర్సింలు స్వప్న దంపతుల కూతురు రాజేశ్వరి ఎస్ఎస్సి పరీక్షల్లో 540 మార్కులు సాధించారు. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబంలో పుట్టిన రాజేశ్వరి చదివి ఉత్తమ మార్కులు పొందాలనే ఏకైక దృఢ సంకల్పంతో పరీక్షలు రాసి మంచి మార్కులను సంపాదించుకున్నారు. మాజీ విద్యా కమిటీ చైర్మన్ భోగ హరినాథ్ సర్పంచ్ ఇండ్ల అనూష సుమన్ ప్రధానోపాధ్యాయులు శోభ ఉపాధ్యాయ బృందం రాజేశ్వరిని అభినందించారు.

# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

.సూర్యాపేట, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :



అత్యాధునిక వైద్యసేవల్లో మరో మైలురాయిగా మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు డా. విక్రమ్ దంతోరి, డా. ప్రశాంత్ బాబు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ మినీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాస్త్ర చికిత్స విజయవంతం గురించి వెల్లడించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన 35 ఏళ్ల గర్భిణికి అండాశయ కిస్టు సమస్యతో తీవ్ర ఇబ్బందులు తలెత్తగా ఆసుపత్రిలో చేర్పించారు. గర్భధారణ సమయంలో ఏర్పడిన కిస్టు మెలిక (టార్షన్), పగిలే (రప్చర్) ప్రమాదం ఉన్న నేపథ్యంలో పరిస్థితి క్లిష్టంగా మారింది. వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స చేపట్టి, మొత్తం గడ్డను తొలగించకుండా అవసరమైనంతవరకే జాగ్రత్తగా తొలగించారు. దీంతో గర్భంలోని శిశువుకు ఎలాంటి ప్రమాదం లేకుండా రక్షి ంచారు. మహిళకు లేటు సంతానం కావడంతో వైద్య బృందం మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. శస్త్రచికిత్సను డా. విక్రమ్ దంతోరి, డా. ప్రశాంత్ బాబు నేతృత్వంలోని బృందం, ఇతర వైద్యుల సమక్షంలో విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉండగా, శిశువును ఎన్ఐసియు లో పర్యవేక్షణలో ఉంచి, మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. సమయానికి చికిత్స అందిస్తే ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తల్లి, శిశువును రక్షి ంచవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్లు వినయ్, రత్నాకర్, వాసుకిరణ్ రెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ దివస్ గా మేడేను పాటిద్దాం

తుంగతుర్తి. ఏప్రిల్ 30. ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక వర్గ దీక్ష దినమైన 140 వ,మే డే ను యుద్ధ బారాలకు, నాలుగు లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ దీక్షా దివస్ గా పాటిద్దాం అని టి యు సి ఐ ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ) జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 140 వ,మే డేకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ సరిగ్గా 140 సంవత్సరాల క్రితం పని గంటల తగ్గింపు కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం, యజమానుల చెర నుండి బానిసల విముక్తి కోసం చికాగో కార్మికులు తమ రక్తాన్ని చిందించి కార్మిక హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఎనిమిది గంటల పని,ఎనిమిది గంటల విశ్రాంతి,ఎనిమిది గంటల కుటుంబ అవసరాలకు సమయాన్ని కేటాయించడం కోసం కార్మికులు సమ్మె సైరన్ మోగించి సాధించుకోవడం జరిగిందని అన్నారు. సరిగ్గా మళ్లీ 140 సంవత్సరాల తర్వాత ఇప్పుడు అవే హక్కుల కోసం భారతదేశంలో కార్మికులు కొట్లాడవలిసిన అవసరం ఏర్పడిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి, 27 కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా, కేంద్రంలోని బిజెపి ఫాసిస్టు మోడీ ప్రభుత్వం కార్మికవర్గ వ్యతిరేకిగా, కార్పొరేట్ దళారీ పెట్టుబడిదారులకు అనుకూల శక్తిగా వ్యవహరిస్తుందని అన్నారు. అదేవిధంగా ఇరాన్ అమెరికా యుద్ధ బూచిని చూపి సామాన్య ప్రజానీకం పై ధరల భారాన్ని మోపి, ప్రజలపై అదనపు భారాన్ని వేస్తుందని ఆరోపించారు. అందుకే కార్మిక వర్గ దీక్ష దినమైన మేడేను నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, అనవసర యుద్ధ బారాలకు వ్యతిరేకంగా నిర్వహిద్దామని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన,వాడవాడల ఎర్రజెండాలను ఎగురవేసి కార్మిక పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల లక్ష్మన్న, టి యు సి ఐ డివిజన్ అధ్యక్షులు దర్శనం రమేష్, నాయకులు మజ్జిగ వెంకటేష్, శ్రీను, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కోఆప్షన్ సభ్యుల ఎన్నిక



తిరుమలగిరి ఏప్రిల్ 30 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. కోఆప్షన్ సభ్యులుగా దేశ్యా నాయక్, మోడేపు పద్మ, ఎస్కే యాకుబ్ పాషా, మహమ్మద్ జాకియా లకు కమిషనర్ ఎం రామచంద్రరావు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ, కౌన్సిలర్లు నూతన ఎన్నికైనా కో ఆప్షన్ సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించి మున్సిపల్ అభివృద్ధిపై పలు అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు గీత, లక్షి ్మ, సోమలక్షి ్మ, శకుంతల, జ్యోతి త్రిషుల్, రమేష్, యాకుబ్ నాయక్, శ్రీనివాస్, యాద గిరి, వెన్నెల, మల్లయి ్య, అధికారులు, తదితరులు

## స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని రిత్వికను అభినందించిన ఎమ్మెల్యే.

సూర్యాపేట, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త) :



తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థిని రిత్వికను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభినందించారు. స్థానిక ప్రముఖ వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్తె అయిన రిత్విక, సూర్యాపేట జయ స్కూల్లో చదువుతూ ఈ ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించిన జగదీష్ రెడ్డి, కృషి, పట్టుదలతోనే ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# బదిలీ అయిన ఏఎస్సై, సిబ్బందికి సన్మానం

..కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయినా ఎస్సై తో పాటు ఇద్దరు సిబ్బందికి సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వేరువేరు పోలీస్ స్టేషన్ లకు బదిలీ అయిన ఏఎస్సై ఆనంద్, హెడ్ కానిస్టేబుళ్లు ఘనీ, భీమా లు చేసిన సేవలను కొనియాడారు. వారికి శాలువా కప్పి సత్కరించి వీడ్కోలు పలికారు. వీరు నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీస్ స్టేషన్కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, భవిష్యత్తులో కూడా వీరు ఇలానే విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు.





# సూర్యాపేట వార్త

## అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త):



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరచి మండలానికి గర్వకారణంగా నిలిచారు. 567 మార్కులతో అస్లాం, శ్రావ్య, చరణ్‌లు మెరిసిపోగా, 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు గణనీయ సంఖ్యలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ గురువారం అర్వపల్లి కూడలిలో విద్యార్థులను అభినందిస్తూ స్వీట్లు తినిపించారు. మండలంలో వరుసగా ర్యాంకులు సాధించడం, 37 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. అలాగే గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రాలలో నూటికి నూరు మార్కులు సాధించి విద్యార్థులు తమ ప్రతిభను చాటారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కంఠమహేశ్వర స్వామి ఆలయానికి 50 వేల విరాళం

తుంగతుర్తి . ఏప్రిల్ 30. ప్రభాతవార్త



కొత్తగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మిల్క్ షేక్ అధినేత తిరుమల ప్రగడ రాహుల్ద్ లు 50వేల రూపాయలు గౌడ సంఘ నాయకులకు గురువారం విరాళం అందజేశారు . ఈ కార్యక్రమంలో గౌడ సన్ఘం నాయకులు వర్ధెల్లి లింగయ్య ,వర్ధెల్లి సత్యనారాయణ ,వర్ధిల్లి వీరభద్రం ,హరీష్ ,వీరన్న ,గుండగాని సందీప్ , నారాయణ ,రాము, గొల్లపల్లి లక్ష ్మయ్య వగలగాని దశరథ ,వెంకన్న ,బిక్షం ,వీరయ్య ,లింగయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

నూతనకల్.. ఏప్రిల్ 30 (ప్రభాతవార్త

కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రయాణికుల దాహార్తిని తెచ్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల అభివృద్ధి అధికారి సునీత స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించ్చి మాట్లాడారు. వేసవిలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉందని అవసరాల నిమిత్తం మండల ప్రజలు మండల కేంద్రానికి వచ్చి వెళుతూ ఉంటారని వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఇంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, ఎంపీఓ శశికళ, నాయకులు కాప రవికుమార్, ఉప్పుల వీరు యాదవ్, శ్రీకాంత్ గోవర్ధన్ వార్డు సభ్యులు ,పంచాయతీ కారోబార్ శంబయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపికలో వివక్ష తగదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 30. ప్రభాత వార్త:.**

అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక జాబితాను ఎలాంటి రాజకీయ వివక్షతకు తావు లేకుండా యధాతధంగా అమలు చేయాలని పట్టణ మున్సిపాలిటీ బారాస ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్, సీనియర్ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్ లతో పార్టీ ప్రతినిధి బృందం గురువారం ఆర్డిఓ వెంకటేశ్వర్లు కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వ సహాయంలో పట్టణ పరిసర ప్రాంతాల్లో పేదలకు అందించేందుకు నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన అధికారుల జాబితాను మార్చి ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు తో అర్హులైన లబ్ధిదారుల పేర్లను తొలగించడం శోచనీయమన్నారు. తొలగించి అర్హుల జాబితాను తక్షణమే పునరుద్ధరించి రాజకీయ ప్రేరిత నిర్ణయాలతో అర్హులైన అబ్ధిదారులకు



అన్యాయం జరగకుండా పేదల ఇళ్లపై రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గంగుల బిక్షం యాదవ్, సందేశి అంజన్ రాజు, గడ్డం దీపికవిజయ్ గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణసుధాకర్,మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, ఎర్రముల దినేష్,పద్మశెట్టి లక్ష్మీ కోటేశ్వరరావు, తిరం శెట్టి సీతాకోటేశ్వరరావు, వార్డు ఇన్చార్జిలు బూక్యా రాంబాబు ఎక్క స్వరూప మణిదీప్, ప్రేమ్ కుమార్, దుర్గాప్రసాద్ తదితరులున్నారు

# పిఏసిఎస్ పాలకవర్గాల రద్దు చెల్లదు!

**పాత కమిటీలను కొనసాగించాల్సిందే**

**హైకోర్టు కీలక ఆదేశాల**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరిగి కుర్చీల్లో ఆసీనులు కానున్న 107 సొసైటీల పాలకవర్గాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసిఎస్) పాలకవర్గాల రద్దుపై ఉన్న వివాదానికి ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ప్రభుత్వం తీసుకున్న రద్దు నిర్ణయం చెల్లదని స్పష్టం చేస్తూ, పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. దీంతో నాలుగు నెలలుగా కొనసాగుతున్న అనిశ్చితికి తెర పడినట్లు కనిపిస్తుందిఫిబ్రవరి 14, 2025కు ముందు ఉన్న అన్ని పిఏసిఎస్ పాలకవర్గాలు తిరిగి తమ పదవుల్లో కొనసాగాలని కోర్టు స్పష్టం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీఓ 597 ద్వారా పాలకవర్గాలను రద్దు చేసి, వారి స్థానాల్లో అధికార ప్రతినిధులను నియమించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా చైర్మన్లు, సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయపోరాటం చేపట్టారు. విచారణ సందర్భంగా పాలకవర్గాల రద్దు ప్రక్రియలో సరైన విధి విధానాలు పాటించలేదని కోర్టు అభిప్రాయపడినట్లు సమాచారం. సహకార సంఘాల స్వయం పాలనకు భంగం కలిగించే చర్యలు సరైనవి కావని పేర్కొంటూ, పాత కమిటీలను కొనసాగించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీఓ 597ను ఉపసంహరించుకోవడంతో పాటు, హైకోర్టు తీర్పు రావడంతో పాలకవర్గాల పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాల్లోని పాలకవర్గాల సభ్యులు తిరిగి కుర్చీలో ఆసీలను కానున్నారు. ఈ తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల పాలనలో తిరిగి స్థిరత్వం నెలకొననుంది. జిల్లాలోని పిఏసిఎస్ చైర్మన్లు, సభ్యులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలలుగా సాగిన పోరాటానికి న్యాయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ తీర్పుతో సహకార సంఘాల స్వయం పాలనకు బలం చేకూరిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో పలు పిఏసిఎస్ కార్యాలయాల్లో పాత కమిటీలు తిరిగి బాధ్యతలు స్వీకరించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. త్వరలోనే పూర్తి స్థాయిలో పాలన పునరుద్ధరించబడే అవకాశం ఉంది.




# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 30**



మండలంలోని సోమవారిగూడెంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చరక సంధ్య శ్రీనివాస్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చరక సంధ్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ హక్కులను తెలుసుకొని చెడు అలవాట్లకు యువకులు దూరంగా ఉండాలని చట్టప్రకారం నడుచుకోవాలని ఆయన అన్నారు. ఎస్సై ఉప్పు సురేష్ మాట్లాడుతూ హక్కులకు భంగం కలిగించకుండా చట్టాన్ని గౌరవించాలని యువకులు బాధ్యత తీసుకోవాలని స్వేచ్ఛ సమానత్వాన్ని పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ ( గ్రామ పాలన అధికారి) పేలపూడి ప్రసాద్, గ్రామ సెక్రెటరీ అశోక్, ఉప సర్పంచ్ సింగం చంద్రయ్య వార్ద్ మెంబర్ చరక ప్రవీణ్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

వరిధాన్య కొనుగోళ్లు ముమ్మరం అవుతున్న నేపథ్యంలో రైస్ మిల్లర్లు తక్షణమే ధాన్యం దిగుమతులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకారెడ్డి ఆదేశించారు. గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పెరిగిపోకుండా మిల్లర్లు వెంటనే స్పందించాలని సూచించారు. మిల్లులు సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, షిఫ్ట్‌ల వారీగా ధాన్యం దిగుమతులు నిరంతరంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపులో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయం చేసుకోవాలని మిల్లర్లకు దిశానిర్దేశం చేశారు. ఇక, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది రైస్ మిల్లుల వద్ద పర్యవేక్షణ పెంచి, ధాన్యం దిగుమతులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి ,శేఖర్ రెడ్డి, డీసీఎస్ఓ, డీఎంసీఎస్ రోజా రాణి, హరికృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం

**గుండాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**



మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న అబ్బాస్ ఫౌండేషన్ మరోసారి తన మనసున్నతిని చాటుకుంది. గుండాల మండలం తుర్కల షాపురం గ్రామానికి చెందిన నాగటి భిక్షపతి ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలిచింది. ఈ సందర్భంగా అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ అవసరాల కోసం రూ. 5,016 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సహాయం ద్వారా బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక పరుశరాములు, మల్లెపాక మదన్ మోహన్, అల్వాల రాజు, గొల్లపల్లి రాజు, గ్రామ సర్పంచ్ కునగల్ల లిల్లీ గణేష్, వార్డు సభ్యుడు కోర్న స్వామి, వంగూరి అనిల్, బోనసీ నాగన్న, జవ్వాజి మహేందర్, సంజీవ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామస్థులు అబ్బాస్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్ని బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



ఆత్మకూర్ ఎం మండలంలో రాయపల్లి నుండి మోత్కూరు వెళ్తున్న మెయిన్ రోడ్డు మూల మలుపు వద్ద ఆగి ఉన్న గడ్డి లోడు ట్రాక్టర్ ఎడమవైపులా సగం కింది వైపు సగం రోడ్డు వైపు నిలపడంతో బోనగిరి నుండి వెళ్తున్ రాయల్ బండి వ్యక్తి డి కొనడంతో చెయ్యి విరిగిందని అక్కడి గ్రామస్తులు తెలిపారు . అతని వివరాలు ఇంతవరకు తెలియలేదు. పోలీసుల కు సమాచారం మేరకు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై లక్ష్మీ నారాయణ తెలిపారు.

# పేదవాడి కళ ఇందిరమ్మ ఇల్లు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 30**



నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది మన ప్రభుత్వమే అని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు. నార్కెట్‌పల్లి మండలం ఏనుగులదొరి గ్రామానికి చెందిన కిసాటి కృష్ణవేణి చంద్రశేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మరియు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్నేహ సంఘాలతో... కిశోర బాలికల "సంఘ"టితం..

ఆత్మస్తైర్యంతో బాలికలు సమాజంపై అవగాహన సారించాలి..బాల్య వివాహాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టడం ..బాలికల విద్యను ప్రోత్సహించడంమునుగోడు ఏప్రిల్ 30 ప్రభాతవా్గ్రామీణ ప్రాంతాలలో కిశోర బాలికల అభ్యున్నతికి స్నేహ సంఘాలు తోడ్పాటును అందించనున్నాయి.. ఆర్థికంగా చేయూతన అందించేందుకు మహిళా సంఘాల మాదిరిగా కిషోర బాలికలను స్నేహ సంఘాల పేరిట "సంఘ"టితం చేసి.. పొదుపు సంఘాలను ఏర్పాటు చేస్తుంది.. ఉన్నత చదువులు వారి కెరీర్ లో విజయాలు సాధించడానికి అవసరమైన వాతావరణం నెలకొల్పడం పాలు అంశాలపై సంఘాల ఏర్పాటుకు పూర్తిస్థాయి విధివిధానాలతో రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.. కౌమార దశ బాలికలతో మండల సంఘమిత్ర అధికారులు స్నేహ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నారు.. బాలికలలో పొదుపు అలవాటు చేసి ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా తయారు చేయడమే లక్ష్యంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కంకణం కట్టుకుంది...మహిళ స్వయం సహాయక సంఘాల మాదిరిగానే బ్యాంకు ఖాతాల నిర్వహణ, రుణాల మంజూరు చెల్లింపులు ఉంటాయి. కిషోర్ బాలికలు ఆత్మస్థైర్యంతో జీవించేలా సమాజంపై అవగాహన కల్పించనున్నారు. బాల్య వివాహాలను అరికట్టి.. బాల్య దశలో గర్భం దాల్చకుండా అవగాహన కల్పించనున్నారు. ప్రతి బాలిక ఆత్మరక్షణ కలిగేలా జీవ నైపుణ్యం అభివృద్ధి చేయనున్నారు. ఆరోగ్యం, లింగ సమానత్వం, సైబర్ క్రైమ్ వంటి విషయాలపై కులంకుశంగా కిషోర బాలికలతో చర్చిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలపై ప్రతినెల నిర్వహించే సంఘ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సేర్ఫ్ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు అలాగే ఇతర శాఖలకు చెందిన వైద్య, ఆరోగ్య, పోలీస్, విద్య, శిశు సంక్షేమ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. దీంతో బాలికలు ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని కిషోర బాలికలు సాదరికత సాధిస్తారని అధికారులు భావిస్తున్నారు.



కిషోర బాలికల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంబాలికల సాధికారత కోసం మండలంలో కిషోర్ బాలికలతో గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాలు (స్నేహ) ఏర్పాటు జరుగుతుంది. ఇందిరా మహిళా శక్తి మిషన్లో భాగంగా బాలికలు సమగ్ర అభివృద్ధి సాధించడానికి ప్రతినెల అధికారులతో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. మంచి నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు చేపడతాం. కిషోర బాలికలు ఆత్మవిశ్వాసంతో జీవించడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ బాల్యవివాహాలను అరికడతాం.

## మండల టాపర్ చరితకు అభినంధనలు

**మేళ్ళచెరువు ఏప్రియల్30 ప్రభాతవార్త**



మండలము లోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ సిమెంట్ ఇండస్ట్రీయస్, ప్రియా సిమెంట్ ప్రాంగణములో గల ప్రియా ఎడ్యుకేషన్ అకాడమీ పాఠశాల 10వ తరగతి విద్యార్థి చిలకరాజు చరిత 584 మార్కులతో మండల టాపర్గా అగ్రస్థానం పొందిన సంధర్భముగా గురువారం పరిశ్రమ జనరల్ మేనేజర్ ఆవుల సీతారామిరెడ్డి, డి.జి.యం. చెరుకువాడ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శౌరిబాబుతో పాటు పలువురు చరితను అభినంధించి ఆశీర్వదించారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

**చింతలపాలెం (ప్రభాతవార్త) ఏప్రిల్ 30 :**



పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటా యని, భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉంటా యని తహసిల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడి మల్కాపురం గ్రామంలో పౌర హక్కుల పరిరక్షణ కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యులుగా పాల్గొన్న తహసిల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్ట పరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కుల వివక్ష, అంటరాని తనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు వర్గాల వారు సోదర భావంతో మెలగాలని సూచించారు. కులమతాలకు అతీతంగా అందరిని సమానంగా గౌరవించినప్పుడే సమాజంలో నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని అన్నారు.ర్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, కార్యదర్శి అనిత కుమారి, మాజీ సర్పంచ్ మల్లెల నాగిరెడ్డి, ఆశ వర్కర్లు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి సమ్మర్ క్యాంప్

**నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోనిపిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే ఒకటి నుండి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు గురువారం తెలిపారు, ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు క్రీడలు స్పోర్ట్స్ చిత్రలేఖనం డాన్స్ యోగా మెడిటేషన్ సాంస్క ృతిక అంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి గల విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు

## అధికమార్కులు సాధించిన విద్యార్థులకు ఘనసత్కారం

**మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాత వా ర్త**



మండలంలోని రామపురం గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు భూక్య రాములు నాయక్ మాట్లాడుతూ 43మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 41 మంది విద్యార్థులు మార్కులతో ఉత్తీర్ణులైయ్యారని అన్నారు. 41మంది విద్యార్థులను అభినంధించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిన్ని మధు. రహనా బేగం, ఉయ్యాల నాగేశ్వరరావు. భాస్కర్రావు బాలాజీ, మదన్మోహనుప్తా, శ్రీనివాసరావు, రంగారావు, చంద్రశేఖర్తోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు

## ఉచిత మెగా వేద్య శిబిరానికి అపూర్వ స్పందన

### 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు



**నేరేడుచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ఆర్థిక సహాయంతో మలక్పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందం గురువారం నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది, ఈ వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, ఎముకల వ్యాధులు, డయాబెటిస్ స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన వైద్య నిపుణులులు సుమారు 300 మందికి ఈసీజీ, 2డి ఈకో, కొలెస్ట్రాల్, క్యాల్షియం తదితర ఉచిత పరీక్షలు చేశారు, అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ కుమారుడు మోహన్ కుమార్ ముందస్తుపుట్టినరోజు సందర్భంగా ఉచిత పరీక్షలు చేయించు కున్న వారందరికీ పెరుగు అన్నం పంపిణీ చేశారు,ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, యడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, రూప బాలు, బాల వెంకటేశ్వర్లు, గంధంశావయ్యా, గుండా సత్యనారాయణ, తక్కెళ్ళపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ... విద్యార్థులు మెరిశారు

**ప్రైవేటుకు దీటుగా సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు**

**గతేడాది కంటే స్వల్పంగా తగ్గిన ఫలితాలు**

**ప్రభుత్వ పాఠశాల్లో 98 శాతం ఉత్తీర్ణత నమోదు**

**ఈ ఏడాది ఫలితాల్లో బాలికలదే హవా**

**ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నకాపర్తి మండల టాప్**

**577మార్కులతో హెచ్. శ్రీవిద్య మండల టాపర్**




**చిట్యాల రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలం లోని 11 ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 271 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 266 మంది ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### ప్రభుత్వ పాఠశాలల వారిగా ఫలితాలు ఇలా...

వెలిమినేడు జడ్పీహెచ్ఎస్లో 36 మంది, ఏపూర్ జడ్పీహెచ్ఎస్లో 11 మంది, పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్లో 32 మంది, చిన్నకాపర్తి జడ్పీ హెచ్ఎస్లో 24మంది, చిట్యాల జడ్పీహెచ్ఎస్లో 38, వనిపాకల జడ్పీ వాచ్ఎస్లో 10 మంది, ఎలికట్టె జడ్పీహెచ్ఎస్లో 16మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గుండ్రాంపల్లి, నేరడ జడ్పీహెచ్ఎస్లో 35 మంది చొప్పున విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 34 మంది చొప్పున పాసవ్వగా ఒక్కొక్కరు చొప్పున ఇద్దరు ఫెయిలవ్వగా 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్కు చెందిన 23 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఒకరు అణుత్తీర్ణు లయ్యారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్లో 11 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు అణుత్తీర్ణులయ్యారు. 82 శాతం ఫలితాలు సాధించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్లు వీరే..

చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్కు పాఠశాలకు చెందిన హెచ్. శ్రీవిద్య 600మార్కులకు గానూ 577 మార్కుల సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్ గా నిలిచింది. ఏపూర్ జడ్పీహెచ్ఎస్కు చెందిన తర్ర అ ఖిల్ 573 మార్కులతో ద్వితీయ స్థానం, వెలిమినేడు జడ్పీహెచ్ఎస్కు చెందిన కే. దీక్షిత్ 567 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్కు చెందిన ఎడ్ల శ్రీజ 565, నేరడ జెడ్పీహెచ్ఎస్ కు చెందిన ఎం. సంయుక్త 563, పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్కు చెందిన శశాంక్ 561, చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్కు చెందిన మెట్టు వైష్ణవికి 559, కొండ అలేఖ్య 554, ఏపూర్ జడ్పీహెచ్ఎస్కు చెందిన పంతంగి లక్ష్మీ ప్రసన్న 551మార్కులతో ప్రతిభ కనబర్చి తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఈసందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఎంఈవో పానుగోత్ సైదానాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రఘునాథపురం రత్నాలను సత్కరించిన సర్పంచ్

**రాజాపేట, ఏప్రిల్ 30ప్రభాతవార్త**



రాజపేట మండలం రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు పొందడంతో గురువారం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్ చేనేత శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు పొందిన కీసరి ప్రజ్వల్, శెట్టి భాను శ్రీ, బి. రామ్ తేజ్ లను సత్కరిస్తూ పాఠశాలలో 61 మంది ఉత్తమ మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణులు కాగా అందులో 550 కి పైగా 11 మంది 500 కు పైగా 30 మంది విద్యార్థులు మార్కులు పొందడమే కాకుండా ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో మార్కులు సంపాదించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మనోజ్ కుమార్ ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన కేజీబీవీ

**చింతలపాలెం చింతలపాలెం, ఏప్రిల్ 30 ( ప్రభాతవార్త) :**

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) చింతలపాలెం పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ చూపింది. మొత్తం 26 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరవ్వగా, అందరూ ఉత్తీర్ణులవడంతో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ ఫలితాల్లో ఆరుగురు విద్యార్థినులు 500 కి పైగా మార్కులు సాధించడం విశేషం. టాప్ స్కోరర్లలో మువ్వ కావ్య 522 మార్కులు, మంగళపల్లి సుస్మిత 518 మార్కులు. జనిగ మహాలక్ష్మి, చిలక ఆర్చన తలా 512 మార్కులతో మెరుగైన ప్రతిభ కనబరిచారు. మునగ నవ్య 502 మార్కులు, దొంతరబోయిన నవ్య 500 మార్కులు సాధించారు. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించామని ప్రత్యేక అధికారి టి. ప్రసన్న తెలిపారు.

## ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**తుర్కపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** పదవ తరగతి ఫలితాల్లో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ట్యుటోరియల్ నిర్వాహకులు కోరెళ్ళ కల్పన నాగరాజు విద్యార్థులను అభినందించి సత్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిగత జీవితాల్లో వివిధ స్థాయిల్లో బాగా స్థిరపడాలని ఆకాంక్షించారు .మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాజియా ఖాతున్ (555), ఎ.సాత్విక (546), అస్రా ఫరీన్ (510) లను సన్మానించారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగం పెంచాలి

**గుండాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**



జిల్లాలో అమలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన గృహప్రవేశాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం గుండాల మండలం అనంతారం గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించి ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల సంఖ్య, వాటి దశల వారీ పురోగతి, పూర్తి శాతం వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఇప్పటివరకు పూర్తైన పనులకు సంబంధించిన బిల్లులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయా అని విచారించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి పనులు ఆలస్యం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి, కార్మికుల కొరత వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందిస్తున్న సాయం సకాలంలో అందుతున్నదా, నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు.అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరంగా ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల సంఖ్య, వాటిలో చదువుతున్న చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు సురక్షిత వాతావరణంలో సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైస్కూల్ ప్రాంగణంలో కొత్త అంగన్వాడీ గది నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల వివరాలను తెలుసుకున్న కలెక్టర్, వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెగ్యులర్గా వైద్య పరీక్షలు జరుగుతున్నాయా అని ఆశా వర్కర్లను ప్రశ్నించారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. గర్భిణీలకు అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఒక గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, సమతుల్య ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇటీవల భర్తను కోల్పోయిన గర్భిణీ స్త్రీ కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్, ఆమెకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహకరించాలని ఆదేశించారు.గ్రామ స్థాయిలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమయానికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ధాన్యం తూకాలను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ సంపత్, వ్యవసాయ శాఖ ఏవో సూరజ్ కుమార్, ప్యాక్స్ సీఈఓ నాగయ్య, మిషన్ భగీరథ ఏఈ ఆనంద్, ఎంఆర్ఐ ప్రభుదాస్, ఏఈఓ శ్వేత, సర్వేయర్ సుష్మా, అంగన్వాడి టీచర్ స్వప్న, జీపీవో సైదులు తదితర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## స్వర్ణగిరిలో ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు

**పలు రకల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు**

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి దేవాలయంలో గురువారం లక్షి ్మ నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని స్వామివారికి స్నపన తిరు మంజనం నిర్వహించి విశేష అలంకరణ చేసి అంగరంగ వైభవంగా సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. దేశశాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా సుమారు 2వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణం

**ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట రూరల్, ప్రభాతవార్త ఏప్రిల్ 30**



శ్రీ శ్రీ శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణం వేద మంత్రోచ్చారణలతో అత్యంత పవిత్రంగా కన్నుల పండుగగా సూర్యాపేట మండల పరిధిలోని గురువారం బాలెంల గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించి పూలమాలలతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి మన గ్రామంలో కొలువై ఉండడం మనందరి అదృష్టంగా భావిస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలకు ఉండాలని అందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో జీవించాలని ఈ గుడిని ఆ భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ శివరాత్రి శేఖర్ 75, 000/వేల రూపాయల సొంత ఖర్చుతో గుడికి రంగులు వేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, కౌన్సిలర్స్ వెలుగు వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కంచర్ల యాదవ రెడ్డి, ఉపసర్పంచ్ శివరాత్రి బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, నాయకులు కంచర్ల వేణు, సట్టు లింగయ్య, తంతనపల్లి సతీష్, వార్డ్ మెంబర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## హాస్టళ్ల పర్యవేక్షణలో టెక్నాలజీ వినియోగం తప్పనిసరి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



జిల్లాలో హాస్టళ్ల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ను వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ సూచనలు చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన కలెక్టర్, ప్రతి నెల హాస్టళ్లను సందర్శించే సమయంలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అధికారులు సమగ్రంగా దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థుల నివాస సౌకర్యాలు, భోజన నాణ్యత, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, భద్రత వంటి కీలక అంశాలను పరిశీలించి, గుర్తించిన సమస్యలను వెంటనే మొబైల్ యాప్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ విధానం ద్వారా సంబంధిత శాఖలకు తక్షణ సమాచారం చేరి, సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.మొబైల్ యాప్ వినియోగం వల్ల పర్యవేక్షణ వ్యవస్థలో పారదర్శకత పెరగడమే కాకుండా, బాధ్యతాయుత పరిపాలనకు దోహదం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అధికారులు యాప్ను సమర్థవంతంగా వినియోగించి హాస్టళ్లలోని లోపాలను త్వరితగతిన సరిచేయాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని మండల స్పెషల్ అధికారులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ జ్వాల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**చిలుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



:చిలుకూరు మండల పరిధిలోని బాదవ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ జ్వాల లక్ష్మీ ్మనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను గురువారం వైభవంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, శ్రీ జ్వాల లక్ష్మీ ్మ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు, భక్తులు నరసింహస్వామి నీ దర్శించుకుని కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు మొక్కుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు, ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**చింతలపాలెం, ఏప్రిల్ 30 ( ప్రభాతవార్త):**

విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అంజనీ సిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. వెంకట్రాజు అన్నారు. గురువారం పదవ తరగతి 2026 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సీత మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల టాపర్లుగా నిలిచిన ఆదిమూలం వర్షిణి (578 మార్కులు), భూమిరెడ్డి సంజన (574 మార్కులు), ఆనంగి గోపీనాథ్ (566 మార్కులు)లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మండల స్థాయిలో టాపర్లుగా నిలవడం గర్వకారణమన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న విలువలతో కూడిన విద్య వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి చేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. అలాంటి విద్య దేశ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా టాపర్లకు పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు పీజే థోమస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తములను సత్కరించిన రాజపేట వాసులు

రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త




యాదాద్రి జిల్లా రచయితల సంఘం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత,, ప్రజా కవి డాక్టర్ నందిని సిద్ధారెడ్డి కి, ఐఏఎస్ హోదా పొందిన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లను గురువారం రచయిత భోగ హరినాథ్ మార్త జగదీష్ లు సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కవుల జీరసం అధ్యక్షులు కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ ల ఆధ్వర్యంలో, అభినందన సన్మానం చేయగా రాజపేట మండలం కు చెందిన రచయిత భోగ హరినాథ్, మార్త జగదీష్ లు అభినందన సత్కారం చేశారు.తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి , ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లకు సన్మానం చేసారు.

## ఎస్ఎస్‌సి మండల టాపర్‌కు ఘన సన్మానం

ఆలేరు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):



ఆలేరు మండలం మంథనపల్లి గ్రామానికి చెందిన నారమల రేష్మ పదో తరగతిలో 554 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. శారాజీపేట ప్రభుత్వ పాఠశాలలో చదివిన రేష్మ తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. బీసీ వర్గానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయి విజయం సాధించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేష్మను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెరపు రాములు రేష్మను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అశోక్, వల్లపు సోమరాజు, కందుల సురేష్, సబిత, రామదేవి, కందుల స్వప్న తదితరులు పాల్గొని రేష్మకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజాపేట మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా నాగపురి ఎల్లయ్య.......

**రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** రాజాపేట మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం రాష్ట్ర నాయకులు ఏడుకొండల వెంకటేశ్వర ఆధ్వర్యంలో జరిగాయి. కుల బాంధవుల ఐక్యత, సంక్షేమం,వృత్తిదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కమిటీ పనిచేస్తుందని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బోనాల వెంకటేష్ అన్నారు. అధ్యక్షులు గా రాజాపేట కు చెందిన నాగపురి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమవారం గ్రామానికి చెందిన తవిటి కృష్ణమూర్తి, కోశాధికారిగా రఘునాథపురం గ్రామానికి చెందిన ఎదునూరి ప్రభాకర్, గౌరవ జిల్లా నాయకత్వం కు సింగారం గ్రామానికి చెంది నబోనాల వెంకటేష్, ఉపాధ్యక్షులు గా బసంతాపురం గ్రామానికి చెందిన కట్కూరి మల్లేష్, రాజాపేట కు చెందిన చల్మలపల్లి లక్ష్మణ్, కార్యదర్శులుగా సింగారం గ్రామానికి చెందిన బోనాల నవీన్, జాల గ్రామానికి చెందిన కొల్లూరి కరుణాకర్, సహాయ కార్యదర్శి గా నర్సాపురం గ్రామానికి చెందిన పేరాల రాజు, ప్రచార కార్యదర్శిగా బొందుగుల గ్రామానికి చెందిన శనిగరం కరుణాకర్, యూత్ విభాగం కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల భాస్కర్, ఉద్యోగ విభాగం కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల నర్సింలు, వృత్తి దారుల విభాగం కు పాముకుంటకు చెందిన నాగపురి కిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని రాష్ట్ర నాయకులు ఏడుకొండల వెంకటేశ్వర్ అభినందించారు.

## ఈ కేవైసీని తక్షణం రద్దు చేయాలి

రాజాపేట ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులను ఇబ్బంది పెడుతు ఉపాధికి దూరం చేస్తున్న ఈ కేవైసీని వెంటనే రద్దుచేసి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తానన్న హామీని తక్షణం అమలు చేయాలని కోరారు. గురువారం రాజపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించిన అనంతరం " ధర్నాఖిఖి కార్యక్రమాన్ని నిర్వహించి సూపరిండెంట్ కు డిమాండ్స్ తో కూడిన మెమొరండాన్ని అందించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ముఖ ఆధారిత ఫోటోలతో కూలీలను కష్టాలపాలు చేస్తుందని విమర్శించారు. మరోపక్క 2005లో అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చారని అన్నారు. పాత చట్టంలో కార్మికులకు అన్ని రకాల హక్కులు, పని కోసం అడగగానే పని ఇవ్వడం, జాబు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చేవారని అన్నారు. కానీ నేటి మోడీ తీసుకొచ్చిన జిరాంజీ పథకంలో కార్మికులకు ఉపయోగపడే ఏ ఒక్క హక్కు లేదని భూస్వాముల, పెట్టుబడిదారుల, పాలకుల దయాదాక్షనాల మీద కార్మికులు ఆధారపడి జీవించే విధంగా చట్టాన్ని రూపొందించారని విమర్శించారు. ఇప్పటికే చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం



కూడా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం పాల్గొని మాట్లాడగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంధమల్ల రాజయ్య, కార్యదర్శి కట్ట రవికుమార్, ఉపాధ్యక్షులు ఇంజ మైసయ్య, భీమన బాలయ్య, సహాయ కార్యదర్శులు కొమ్ము ఎల్లమ్మ, పులి పెద్ద రేణుక, మండల నాయకులు గొల్లూరి ప్రభాకర్, పులి చిన్న రేణుక, దొరగొల్ల కరుణాకర్, అనుప సత్యలక్ష్మి, ఉపాధి హామీ కార్మికులు ఉప్పరి గోపాల్, అనసూయ, పద్మ, చంద్రమ్మ, మల్లమ్మ, బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో 3 ర్యాంకులు

### ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో బెస్ట్ టీం వర్క్....



**రాజాపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** రాజపేట మండలంలో ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలు అత్యద్భుతంగా రావడంతో రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. గత చరిత్ర రికార్డులు తిరగరాస్తు సరిలేరు మీకెవ్వరు అనే విధంగా ఈసారి ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అత్యద్భుత ఫలితాలు వచ్చాయి. మొత్తం 12 ప్రభుత్వ రెండు ప్రైవేటు ఒక గురుకుల పాఠశాలలో 433 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షకు నూరు శాతం హాజరయ్యారు. 500 కంటే ఎక్కువ మార్కులు అత్యధికంగా పొందడంతో పాటు దాదాపు అందరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంతేకాకుండా నూరు శాతం ఉత్తీర్ణతతో మరో రికార్డు నెలకొల్పి యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో రాజపేట ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ మనోజ్ కుమార్ తడక రాజు శోభారాణి ప్రభాకర్ విజయలక్ష్మి వసంత కోటిరెడ్డి శ్రీనివాసరెడ్డి బి. రమేష్ రవీంద్రారెడ్డి కిరణ్ లతోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, వృత్తి పట్ల నిబద్ధతతో బోధన చేయడంతో పాటు విద్యార్థులలో మనోధైర్యాన్ని అందజేసి సఫలీకృతులయ్యారు. వేల రూపాయల డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో చదవడం కంటే పూర్తి శిక్షణతో మూడు విధాల వడపోసి ఉపాధ్యాయ వృత్తిలో నియమితులైన ఉపాధ్యాయులచే చక్కటి విద్యాబోధన, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా బోధన మెటీరియల్స్, ఆహ్లాద వాతావరణం తో భవనాలు లాంటి పలు సదుపాయాలకు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు అద్దం పడుతున్నాయి. లక్ష్యసాధన రాజపేటలో కనిపిస్తుండడంతో ప్రభుత్వ పథకాలకు అద్భుత ఫలితాలు దక్కాయి. దీంతో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఎంఈఓ చందా రమేష్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో మొదటి 10 ర్యాంకులలో అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు రాజపేట మండలం నుండి ఎన్నికైనట్లు వివరించారు. రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థి కీసరి ప్రజ్వల్ 569, చల్లూరు ఉన్నత పాఠశాల కు చెందిన గుంటి స్రవంతి 567, రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ శెట్టి భాను శ్రీ 565 మార్కులు సంపాదించి జిల్లాలో ర్యాంకులు పొందినట్లు డీఈవో చెప్పారు. గత 15 సంవత్సరాల నుండి జిల్లా స్థాయి ర్యాంకులు దక్కించుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రఘునాథపురం తన స్థానాన్ని పదిలం చేసుకుంటూ మరొక అడుగు ముందుకు వేసినట్లు ఆయన చెప్పారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, అన్ని పార్టీల నాయకులు సర్పంచులు ఉత్తమ ఫలితాల పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఏది ఏమైనా ఎస్ఎస్సి అద్భుత ఫలితాలకు కేరాఫ్ రాజాపేటగా నిలిచిపోవడం విశేషం.

## చిలుకు స్వామికి శ్రమ శక్తి అవార్డు....

ఆలేరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



ఆలేరు మండలం శారజీపేట గ్రామానికి చెందిన చిలుకు స్వామి శ్రమశక్తి అవార్డుకు ఎంపికయ్యారు. గత 14 సంవత్సరాలుగా రైల్వేలో, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో, పనిచేస్తూ, పలు సేవలను అందిస్తున్నారు. అంతే కాకుండా, సికింద్రాబాద్ డివిజనల్ అసిస్టెంట్ సెక్రెటరీగా, 42 వేల మంది కార్మికులకు సేవలాందిస్తున్నారు. అనేక రకాలుగా సేవలాందిస్తు న్నందున, కార్మికుల దినోత్సవం మేడే ను పురస్కరించుకొని, రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ల చేతుల మీదుగా ఆయన శ్రమ శక్తి అవార్డును అందుకోనున్నారు. ఈ అవార్డును అందుకోబోతున్న చిలుకు స్వామికి షారాజీ పేట గ్రామానికి చెందిన ప్రముఖులు కంతి మహేందర్ రచ్చ రామ్ నరసయ్య,మొ రిగాడి అశోక్, సిరమైన వెంకటేష్ యాదవ్ లు అభినందనలు తెలియజేశారు.

## మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదు

తుర్కపల్లి ,ఏప్రిల్ 30 ప్రభాత వార్త



మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదని, చట్ట రక్షణ కోసం సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన జిరాంజి చట్టాన్ని రద్దుచేసి, పాత పద్ధతిని ఉపాధి హామీ చట్ట రక్షణకు పాటుపడాలని కోరారు. ఉపాధి హామీ కూలీలు ఐదు వారాలు పనిచేసిన రోజుకు ఎంత కూలి వస్తుందో తెలియని అయోమయంలో కార్మికులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు భగవంతు, కాశ బోయిన పెద్దులు, కసరబోయిన పోచయ్య, పద్మ పాల్గొన్నారు

# 108 మంది వీణావాద్య కళాకారులచే వీణా నాద సమ్మేళనం

యాదగిరిగుట్ట ఏప్రిల్ 30, (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో జరుగుతున్నస్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంను పురస్కరించు కొని తొలి తెలుగు వాగ్గేయ కారులు పద కవితా పితామ హులు శ్రీమన్ శ్రీ శ్రీ శ్రీ అన్నమా చార్యుల ద్వాదశ తరము శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల శిష్య బృందము కళ్యాణి హేమలత శిష్య బృందము, శ్రీమతి ఉమాదేవి శిష్య బృందము, శ్రీమతి ప్రశాంతి, శిష్య బృందము చేత సుమారు 108 వీణా వాద్య కళాకారులచే అన్నమాచా ర్యుల కీర్తనలు ఆలాపించారు. ఈ కార్యక్రమం చూస్తున్న భక్తులు మైమరచి పోయారు.

# చలివేంద్రంను ప్రారంభించిన సర్పంచ్ రమావత్ తులసిరామ్

కొండమల్లేపల్లి.ఏప్రిల్30,ప్రభాతవార్త:




కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సర్పంచ్ రమావత్ తులసిరామ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. చలివేంద్రంతో ఏర్పాటు చేయడం అభినందనీయం అని,వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం దోహద పడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత,ఫీల్డ్ అసిస్టెంట్ విజయ,వార్డ్ నెంబర్లు రవి రోజా, మోహన్, గ్రామ ప్రజలు సాయిలు,కాశయ్య రవి శంకర్, గురువాచారి, వెంకటయ్య,సురేష్, ఇదయ్య,బొజ్జ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.

మల్లంపల్లి, ప్రభాతవార్త:

జీడి మల్లంపల్లి మండలంలోని మమ్మద్ గౌస్‌పల్లి, కటాక్షపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న సుమారు 350 మంది కూలీలకు పాలెపు కృష్ణ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులలో పాల్గొంటున్న కూలీలకు వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, వారికి కొంత ఉపశమనం కలిగించేందుకు ఈ మజ్జిగ ప్యాకెట్లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కూలీలకు తాత్కాలిక ఉపశమనం కలిగిందని స్థానికులు పేర్కొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించి నటువంటి 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం లక్ష్మీదేవి పేటలో డ్రగ్స్ నియంత్రణ, శిశు సంక్షేమం పై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంకటాపూర్ పోలీసులు, ములుగు భరోసా సెంటర్ అధికారులు, శిశు సంక్షేమ శాఖ, లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, ఫోక్స్ చట్టం, మాదక ద్రవ్యాల నిర్మూలన, కోసం అవగాహన కల్పించినట్లు ఎస్సై పేర్కొన్నారు. వాటి వల్ల జరిగే నష్టాలను వివరించినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, పోలీసులు, గ్రామస్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# స్నేహ సంఘాలతో... కిశోర బాలికల "సంఘ"టితం..

## ఆత్మస్తైర్యంతో బాలికలు సమాజంలో ముందుకు వెళ్లాలి...



**మునుగోడు,ఏప్రిల్30,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో కిశోర బాలికల అభ్యున్నతికి స్నేహ సంఘాలు తోడ్పాటును అందించనున్నాయి. ఆర్థికంగా చేయూత అందించేందుకు మహిళా సంఘాల మాదిరిగా కిషోర బాలికలను స్నేహ సంఘాల పేరిట "సంఘ"టితం చేసి.పొదుపు సంఘాలను ఏర్పాటు చేస్తుంది.ఉన్నత చదువులు వారి కెరీర్‌లో విజయాలు సాధించడానికి అవసరమైన వాతావరణం నెలకొల్పడం,పలు అంశాలపై సంఘాల ఏర్పాటుకు పూర్తిస్థాయి విధివిధానాలతో రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.ఇందులోభాగంగా కౌమార దశ బాలికలతో మండల సంఘమిత్ర అధికారులు స్నేహ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నారు.బాలికలలో పొదుపు అలవాటు చేసి ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా తయారు చేయడమే లక్ష యంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కంకణం కట్టుకుంది.ఇందులో భాగంగానే మునుగోడు మండల వ్యాప్తంగా 44 గ్రామ సంఘాలు ఉండగా,అందులో దాదాపుగా 18 గ్రామ సంఘాల నుంచి 180 మంది కిషోర బాలికలను గుర్తించి స్నేహ సంఘాలుగా ఏర్పాటు చేశారు.14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు వయసుగల బాలికలను పాఠశాలలో చదువుతున్న,మధ్యలో చదువు మానివేసిన బాలికలను ఏకతాటిపై తీసుకువచ్చి సంఘాలుగా ఏర్పాటు చేశారు. మహిళ స్వయం సహాయక సంఘాల మాదిరిగానే బ్యాంకు ఖాతాల నిర్వహణ, రుణాల మంజూరు చెల్లింపులు ఉంటాయని తెలిపారు.,కిషోర్ బాలికలు ఆత్మస్థైర్యంతో జీవించేలా సమాజంపై అవగాహన కల్పించనున్నారు. బాల్య వివాహాలను అరికట్టి,ప్రతి బాలిక ఆత్మరక్షణ కలిగేలా జీవ నైపుణ్యం అభివృద్ధి చేయనున్నారు.ఆరోగ్యం,లింగ సమానత్వం, సైబర్ క్రైమ్ వంటి విషయాలపై కులంకుశంగా కిషోర బాలికలతో చర్చించి, డిజిటల్ లావాదేవీలపై ప్రతినెల నిర్వహించే సంఘ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సేర్ప్ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు అలాగే ఇతర శాఖలకు చెందిన అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.దీంతో బాలికలు ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని కిషోర బాలికలు సాదరికత సాధిస్తారని అధికారులు భావిస్తున్నారు.కిషోర బాలికల అభివృద్దే ప్రభుత్వ లక్ష యంగాబాలికల సాధికారత కోసం మండలంలో కిషోర్ బాలికలతో గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాలు (స్నేహ) ఏర్పాటు జరుగుతుంది.ఇందిరా మహిళా శక్తి మిషన్లో భాగంగా బాలికలు సమగ్ర అభివృద్ధి సాధించడానికి ప్రతినెల అధికారులతో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మంచి నైపుణ్య అభివృద్ధి,శిక్షణ కార్యక్రమాలు చేపడతామని మునుగోడు సహాయ ప్రాజెక్ట్ అధికారి గొసుల భాస్కర్ వెల్లడించారు.కిషోర బాలికలు ఆత్మవిశ్వాసంతో జీవించడమే లక్ష యంగా ముందుకు సాగుతామన్నారు. బాలికల విద్యను ప్రోత్స హిస్తూ బాల్యవివాహాలను అరికడతామని పేర్కొన్నారు.

# వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న పసర ఎస్సైలు

## దేశ సేవలో 40ఏళ్లు బిఎస్ఎఫ్ లో ఇన్స్పెక్టర్గా పదవి విరమణ స్వగ్రామంలో ప్రజల మధ్యన విరమణ వేడుకలు

### పసర ఎస్ఐ తాజుద్దీన్




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో అప్పటి సివిక్స్ అధ్యాపకుడు నరసయ్య దేశ భద్రతకు జవాన్లు చేస్తున్నటు వంటి త్యాగాలను క్లాసులో చెప్పడంతో,స్ఫూర్తిగా తీసుకున్న నిడుమోలు వెంకటేశ్వరరావు డిగ్రీ చదువుతూ బిఎస్ఎఫ్ రిక్రూట్మెంట్ లోకి వెళ్లి దేశ సేవకు వెళ్లారు.40 ఏళ్ల పాటు దేశ సరిహద్దుల్లో ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చుకుంటూ దేశ రక్షణలో దీర్ఘకాలం పనిచేసిన వెంకటేశ్వరరావు సేవలు చాలా గొప్పగాని పస్రా ఎస్సై తాజుద్దీన్ అన్నారు.గోవిందరావుపేట మండలం కోటగడ్డ గ్రామంలో గొల్యాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో తాజుద్దీన్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోని క్రమశిక్షణ దేశభక్తి పట్ల అంకితభావం పెంపొందించుకోవాలని సూచించారు. సరిహద్దుల్లో జవాన్లు ప్రాణాలకు తెగించి దేశ రక్షణ కు సేవలందిస్తుండడం వల్లనే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని అన్నారు. దేశానికి సేవచేసే భాగ్యం కొంతమందికి మాత్రమే కలుగుతుంది అలా కోటగడ్డ గ్రామం నుంచి ఆ మహాభాగ్యం వెంకటేశ్వరరావు దక్కిందన్నారు. వెంకటేశ్వరరావు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అలాగే జన్మనిచ్చినటు వంటి ఊరు కోసం తన వంతు సహకారాన్ని అందించి ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసర ట్రైని ఎస్సై ఆంజనేయులు,కోటగడ్డ గ్రామ సర్పంచ్ లిల్లీ, ఉపసర్పంచ్ నిడుమోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు ఏనుగు శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి పద్మ మాజీ వార్డు సభ్యురాలు గడ్డం ఉపేంద్ర, గోవిందరావుపేట మండలం మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మువ్వా రామారావు, పస్రా హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాట్రగడ్డ సతీష్ కుమార్ క్రాంతి కుమార్ గ్రామస్తులు ఇదినూరు వెంకట పాపిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, కొమరపాలెం ధర్మారావు, నిడుమోలు సాంబయ్య, వేముల మాడ సాంబశివరావు, వేములవాడ రంగారావు రామారావు, గోల్యాల సమ్మిరెడ్డి తుమ్మల కృష్ణారెడ్డి,కొమరపాలెం సమేశ్వరరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మట్ట పాపిరెడ్డి, మట్ట సోమిరెడ్డి, కుంచాల తిరుపతిరెడ్డి, బైరి కొండల్ రెడ్డి, బండ బుచ్చిరెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి, దాసరి సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు గీతాంజలి దంపతులను గ్రామస్తులు స్నేహితులు ఘనంగా సన్మానించారు.

# టియూడబ్ల్యూజే (ఐజేయూ ) యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

## మే 15న ములుగులో ఐజేయు యూనియన్ మహాసభ నిర్వహణ.

## మహాసభను విజయవంతం చేయాలని పిలుపు

### ఐ.జే.యు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** టి యు డబ్ల్యూ జే (ఐ జే యూ ) యూనియన్ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని, ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు పిలుపునిచ్చారు.గురువారం గోవిందరావుపేట మండలం బస్సాపూర్ సమీపంలోని విరించి రిసార్ట్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసుదేవ్ ల అధ్యక్షతన యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మండలంలో ఐజేయూ సంఘం సభ్యుల సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండే విధంగా నాయకులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా యూనియన్ రాష్ట్ర నాయకత్వం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. మే 15న ములుగు జిల్లా కేంద్రంలో ఐజేయు మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సంఘం సభ్యులను అధిక సంఖ్యలో తరలించి మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇట్టి మహాసభ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర నాయకత్వం తో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్ హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఐజయు నాయకత్వం కలిసికట్టుగా మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు అంశాలపై ఆయన స్థానిక యూనియన్ నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలగందుల కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భేతి సతీష్ యాదవ్,గంపల శివ,సంయుక్త కార్యదర్శి చుంచు రమేష్. గూగుల మోడీ,హరికృష్ణ, కోశాధికారి బైకానీ నటరాజ్. దాడుల వ్యతిరేక కన్వీనర్ జాలిగం శ్రీనివాస్,చిన్న పత్రికల ప్రధాన కార్యదర్శి ఎనుగందుల శంకర్,జింకల ప్రభాకర్,గోల్కొండ రాజు,ముంద్రాతి ప్రతాప్,కుదురుపాక ప్రవీణ్, అశోక్.పతంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

